


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 201 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 30 శుక్రవారం ఆగస్టు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-



# బెయిల్ పాలిటిక్స్?

బీజేపీతో ఒప్పందం కుదరడంతోనే కవితకు బెయిల్ వచ్చిందని తాజాగా కాంగ్రెస్ ప్రచారం మొదలు పెట్టింది. 16 నెలలు జైల్లో ఉన్న మనీష్ సిసోడియాకు, ఇంకా జైల్లో ఉన్న కేజ్రీవాల్‌కు రాని బెయిల్ కవితకు ఎలా వచ్చిందని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి తన ప్రశ్నల ద్వారా బీజేపీతో మైత్రి కుదిరిందన్న వార్తలు వాస్తవం అన్న రీతిలో అనుమానాలు రేకెత్తించేలా వ్యాఖ్యానించడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీ చేస్తోన్న విమర్శలను బీజేపీ సైతం దీటుగా సమాధానం ఇస్తోంది. లిక్కర్ కేసులో సుధీర్ఘ కాలం జైల్లో కవితను పెట్టింది మేం అయితే ఆమెకు బెయిల్ ఇప్పించింది కాంగ్రెస్ న్యాయవాదుల బృందమే అని కమలం నేతలు ఎదురుదాడికి దిగారు.

### మూడు పార్టీల దాడులు..ఎదురుదాడులు

### లోపాయికారి ఒప్పందమే అంటున్న కాంగ్రెస్

### బీఆర్ఎస్ ,కాంగ్రెస్ ల సంయుక్త విజయం అంటున్న కమలం పార్టీ

### పరస్పరంగా జాతీయ పార్టీల విమర్శలు

### బీఆర్ఎస్‌ను రాజకీయంగా దెబ్బకొట్టేందుకు రెండు పార్టీల వ్యూహం

**హైదరాబాద్, ఆగస్టు 29** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు పరస్పరం రాజకీయ విమర్శలు ఎక్కుపెట్టాయి. కవిత బెయిల్ రావడం వెనుక కారణం బీజేపీయే అని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలు విమర్శిస్తుంటే, బెయిల్ రావడానికి కాంగ్రెస్ సాయం చేసిందని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎదురుదాడికి దిగుతోంది. గత ఎన్నికల ముందు నుండి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బీజేపీ-బీఆర్ఎస్ ల మధ్య లోపాయకారీ ఒప్పందాలున్నాయని ప్రచారం చేస్తూ వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్

మిగతా 2లో

## సీఎం హోదాలో ఉండి ఇలాగే మాట్లాడుతారా

### సీఎం రేవంత్ వ్యాఖ్యలపై 'సుప్రీం' ఆగ్రహం



సీఎం రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గురువారం ఓటుకు నోటు కేసు విచారణ సందర్భంగా.. కవిత బెయిల్ తీర్పుపై రేవంత్ చేసిన వ్యాఖ్యలను ధర్మాసనం ప్రస్తావించింది.

2

## మెరుగైన వైద్యం అందించాలి

### నిర్లక్ష్యంగా వ్యహరించే వైద్యులపై చర్యలు ..

### వైద్యారోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ

2



మెరుగైన వైద్యం అందించాలి సీజనల్ వ్యాధుల కట్టడిలో భాగంగా ఇంటింటికీ జ్వర సర్వే నిర్వహించి బాధితుల రక్తనమూనాలు సేకరించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు.

## హైడ్రాను రాష్ట్రమంతా అమలు చేస్తాం

### చెరువుల పరిరక్షణకే హైడ్రా ప్రయత్నం

### మంత్రి పొన్నం ప్రభాకర్

2



హైడ్రాను రాష్ట్రమంతా అమలు చేస్తాం హైడ్రాను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే ఆలోచనలో ఉన్నామని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం కరీంనగర్‌లోని క్రీడా పాఠశాలలో జరిగిన జాతీయ క్రీడా దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్

### అన్ని వర్గాలకు వసతులు అందుబాటులో ఉండేలా చూడాలి

### భూ సేకరణపై అన్ని శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలి

### అధికారులతో సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్



**హైదరాబాద్:** తెలంగాణ రీజినల్ రింగ్ రోడ్ దక్షిణ భాగం అలైన్‌మెంట్ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించే విధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నూతనంగా ఏర్పడనున్న ఫ్యూచర్ సిటీలో నెలకొల్పనున్న పరిశ్రమలు, అక్కడ నివసించే కుటుంబాలకు అన్నిరకాల వసతులు అందుబాటులో ఉండేలా అలైన్‌మెంట్ ఉండాలన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం, రేడియల్ రోడ్ల నిర్మాణం, డ్రైపోర్ట్‌ను సీ పోర్ట్‌కు అనుసంధానించే గ్రీన్ ఫీల్డ్ రహదారి అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ప్రభుత్వ సలహాదారులు, ప్రధాన కార్యదర్శి, పలువురు ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. దాదాపు 189 కిలోమీటర్ల ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం (చౌటుప్పల్ నుంచి - ఇబ్రహింపట్నం - కందుకూరు - ఆమన్ గల్ చేవెళ్ల- శంకర్ పల్లి - సంగారెడ్డి వరకు) అధికారులు రూపొందించిన అలైన్‌మెంట్‌లో మరికొన్ని మార్పులను ముఖ్యమంత్రి సూచించారు. ప్రతిపాదిత రేడియల్ రోడ్ల ప్రాంతంలో ముందుగానే భూ సమీకరణ, భూ సేకరణ చేయాలన్నారు. భూములిచ్చే రైతులకు సాధ్యమైనంత ఎక్కువ పరిహారం అందేలా చూడాలని ఆదేశించారు. మనదగ్గర డ్రైపోర్టును ఏపీలోని మచిలీపట్నం, కాకినాడ రేవులతో అనుసంధానం చేసే అవకాశాలపై అధ్యయనం చేశాకే గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూపకల్పన చేయాలని, ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇవ్వాలని సీఎం అన్నారు. వ కాలిఫోర్నియాలో ఆపిల్ పండ్ల తోటలోనే 'ఆపిల్' సంస్థ కార్యాలయం, బెంగళూరులో జిందాల్ నేచర్ కేర్ తరహాలో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలోనూ పర్యావం ణహిత నిర్మాణాలకు అధ్యయనం చేయాల న్నారు. ప్రకృతి సౌందర్యానికి నెలవైన రాచకొం డలో సినీ పరిశ్రమ అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయన్నారు. ఆర్‌ఆర్‌ఆర్, రేడియల్ రోడ్లు, ఫోర్త్ సిటీలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ సమీకరణ, భూ సేకరణ విషయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

## 'నేతన్న చేయూత'కు రూ.90 కోట్లు

### నేతన్న నోట్లో మట్టికొట్టిన గత ప్రభుత్వం

### మంత్రి తుమ్మల నాగేశ్వరావు



చేనేత కార్మికులలో పొదుపు భద్రతా భావాన్ని పెంపొందించుటకు ప్రవేశపెట్టిన నేతన్నకు చేయూత పథకానికి సంబంధించి గత ప్రభుత్వం బకాయి పెట్టిన నిధులతో పాటు ఎలాంటి బకాయిలు లేకుండా ముఖ్యమంత్రి చొరవతో ఏకమొత్తంగా రూ.90 కోట్లను నేతన్నకు చేయూత కింద విడుదల చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంత్రి గురువారం నాడు ఒక ప్రకటనలో వెల్లడించారు.

2

## కెసిఆర్‌ను కలిసిన కవిత

### భావోద్వేగానికి గురైన కేసీఆర్



క్కర్ స్కామ్ కేసులో బెయిల్‌పై విడుదలైన బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత గురువారం తన తండ్రి, బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్‌ను ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కలిశారు.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి ఇలాగే మాట్లాడుతారా

న్యూఢిల్లీ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గురువారం ఓటుకు నోటు కేసు విచారణ సందర్భంగా.. కవిత బెయిల్ తీర్పుపై రేవంత్ చేసిన వ్యాఖ్యలను ధర్మాసనం ప్రస్తావించింది. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం కుదరడం వల్లే, కవితకు బెయిల్ వచ్చిందని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. దీన్ని సుప్రీంకోర్టు సీరియస్‌గా తీసుకున్నది. సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి ఇలాగే మాట్లాడుతాడా అని కోర్టు ప్రశ్నించింది. జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని సుప్రీం బెంచ్.. సీఎం రేవంత్ తీరును తప్పుబట్టింది. సీఎం చేసిన వ్యాఖ్యలు.. ప్రజల మెదళ్లలో అనుమానాలకు తావిస్తుందని ధర్మాసనం పేర్కొన్నది. తమ ఆదేశాలపై విమర్శలు వచ్చినా తామేమీ బాధపడమని, కానీ తాము తమ అంతరాత్మ ప్రకారమే విధులను నిర్వర్తిస్తుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి బాధ్యతగా ఉండాలి కదా..? ఇలా ఎలా మాట్లాడుతారు..? కోర్టులను రాజకీయాల్లోకి లాగడం ఏంటి..? రాజకీయ నాయకులను సంప్రదించి మేము ఆదేశాలు ఇస్తామా..? మేము ఎవరి వ్యాఖ్యలు పట్టించుకోం. మేము మా విధి నిర్వహిస్తాం. మేము ప్రమాణ పూర్వకంగా పని చేస్తాం. మేము ఎవరి పనుల్లో జోక్యం చేసుకోం. సర్వోన్నత న్యాయస్థానం అంటే గౌరవం లేదా..? వ్యవస్థల పట్ల గౌరవం ఉండాలి. ఇలాంటి ప్రవర్తన ఉంటే ఓటుకు నోటు విచారణ రాష్ట్రం బయటే నిర్వహిద్దాం.. అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం తీవ్రంగా వ్యాఖ్యానించింది.

## హైడ్రాను రాష్ట్రమంతా అమలు చేస్తాం

కరీంనగర్, ఆగస్టు 29 : హైడ్రాను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే ఆలోచనలో ఉన్నామని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం కరీంనగర్‌లోని క్రీడా పాఠశాలలో జరిగిన జాతీయ క్రీడా దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. హైడ్రా ఏర్పడక ముందే కరీంనగర్‌లో భూ ఆక్రమణదారులు, చెరువుల కబ్జాలపై చర్యలు తీసుకునేందుకు జిల్లా యంత్రాంగానికి పూర్తిగా స్వేచ్ఛనిచ్చామని, అన్ని రకాల చర్యలు తీసుకునే విధంగా అధికారులకు ధైర్యాన్ని ఇచ్చామని తెలిపారు. హైదరాబాద్ అయినా, ఏ జిల్లా యంత్రాంగమైనా ప్రభుత్వ ఉద్దేశం స్పష్టంగా ఉందని చెప్పారు. కరీంనగర్ పరిసరాల్లోని స్థలాల్లో ఆక్రమణలు జరుగుతున్నాయని, ఆధారాలుంటే.. ఆర్‌టీఐ ద్వారా సమాచారం ఇస్తే త్వరగా పరిష్కరించే ప్రయత్నం చేస్తామని చెప్పారు. ప్రభుత్వం ఏ స్థలాల మీద ఆంక్షలు విధించదని, కేవలం చెరువుల పరిరక్షణ కోసమే ప్రయత్నిస్తుందని వివరించారు.

## మెరుగైన వైద్యం అందించాలి

హైదరాబాద్, ఆగస్టు 29 సీజనల్ వ్యాధుల కట్టడిలో భాగంగా ఇంటింటికీ జ్వర సర్వే నిర్వహించి బాధితుల రక్తనమూనాలు సేకరించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో సీజనల్ వ్యాధుల కట్టడిపై అన్ని జిల్లాల వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ కేసులు ఎకువగా నమోదయ్యే హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల కట్టడిలో భాగంగా ఏర్పాటుచేసిన కంట్రోల్‌రూమ్‌కు రోజువారీ రిపోర్టు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ కట్టడిపై హెచ్‌వోడీ, జిల్లా స్థాయిలో డీఎంహెచ్‌ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించి తీసుకుంటున్న చర్యలపై నివేదిక సమర్పించాలని మంత్రి స్పష్టంచేశారు. ఎలీసా టెస్టు చేయకుండా ర్యాపిడ్ టెస్ట్ ద్వారా డెంగ్యూ నిర్ధారణ చేసి ప్రజలను ఆందోళనకు గురిచేసే దవాఖానలను గుర్తించి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న జీవన్‌దాన్ కార్యక్రమంలో భాగంగా అవయవ మార్పిడిపై చర్చించారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ వాసుదేవరావు, ప్రజారోగ్య శాఖ సంచాలకుడు డాక్టర్ రవీందర్‌కుమార్, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణి పాల్గొన్నారు.

## బెయిల్ పాలిటిక్స్ ?

నేతల ఇళ్లపై ఐటీ, ఈడీ దాడులు బీజేపీ, బీఆర్ఎస్ లు సంయుక్తంగా చేయించిన దాడులుగా కాంగ్రెస్ అభివర్ణించింది. బీఆర్ఎస్ కు మళ్లీ అధికారం కట్టబెట్టేందుకే బండి సంజయ్ ను అధ్యక్ష పదవి నుండి బీజేపీ అధినాయకత్వం తప్పించిందని ప్రచారం చేసింది. బీజేపీతో బంధం ఉన్నందుకే కవిత అరెస్ట్ కావడం లేదన్న ప్రచారం పెద్ద ఎత్తున చేపట్టింది. అయితే ఆ తర్వాత బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం, కాంగ్రెస్ అధికారంలోకి రావడం జరిగింది. ఈ తరుణంలో కూడా కవిత అరెస్ట్ కాకపోవడానికి బీజేపీతో ఉన్న బంధమే కారణమన్న విమర్శలు కాంగ్రెస్ నేతలు గుప్పించారు. మార్చి నెలలో కవితను లిక్కర్ కేసులో అరెస్ట్ చేయడం జరిగింది. ఆ తర్వాతి పరిణామాలు తెలిసిందే. గత కొద్ది రోజుల నుండి మాత్రం త్వరలోనే కవితకు బెయిల్ వస్తుందని ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకోవడానికే కేటీఆర్, హరీశ్ రావులు ఢిల్లీలో మకాం వేశారని హస్తం నేతలు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. త్వరలో బీఆర్ఎస్ బీజేపీలో విలీనం కానుందని ప్రచారం మొదలు పెట్టారు. దీన్ని ఇరువురు గులాబీ నేతలు ఖండించాల్సి వచ్చింది. కాంగ్రెస్ నేతలు చెప్పినట్లే బెయిల్ రావడంతో బీజేపీతో ఒప్పందం కుదరడంతోనే కవితకు బెయిల్ వచ్చిందని తాజాగా కాంగ్రెస్ ప్రచారం మొదలు పెట్టింది. 16 నెలలు జైల్లో ఉన్న మనీష్ సిసోడియాకు, ఇంకా జైల్లో ఉన్న కేజ్రీవాల్ కు రాని బెయిల్ కవితకు ఎలా వచ్చిందని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి తన ప్రశ్నల ద్వారా బీజేపీతో మైత్రి కుదిరిందన్న వార్తలు వాస్తవం అన్న రీతిలో అనుమానాలు రేకెత్తించేలా వ్యాఖ్యానించడం గమనార్హం. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ సీట్లు పెరగడానికి బీఆర్ఎస్ త్యాగం చేసినందుకే కవిత బయటకు వచ్చిందని కవిత బెయిల్ వెనుక ఉన్న మతలబు ఇదేనంటూ రేవంత్ రెడ్డి సూత్రీకరించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తోన్న విమర్శలను బీజేపీ సైతం దీటుగా సమాధానం ఇస్తోంది. లిక్కర్ కేసులో సుదీర్ఘ కాలం జైల్లో కవితను పెట్టింది మేం అయితే ఆమెకు బెయిల్ ఇప్పించింది కాంగ్రెస్ న్యాయవాదుల బృందమే అని కమలం నేతలు ఎదురుదాడికి దిగారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అయితే కవితకు బెయిల్ రావడం బీఆర్ఎస్ – కాంగ్రెస్ ల సంయుక్త విజయంగా అభివర్ణించారు. కవిత కేసు ను వాదించిన అడ్వకేట్ ను రాజ్యసభకు పంపడం అనే ఒప్పంద వల్లే కవితకు బెయిల్ సాకారమయిందని ఆరోపణ చేశారు. ఇలా కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై పరస్పర రాజకీయ యుద్ధానికి దిగడం తెలంగాణలో పొలిటికల్ హీట్ పెంచింది. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కీలక రాజకీయపార్టీలుగా ఉన్నవి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు. అయితే ఎన్నికల ముందు బీఆర్ఎస్ ను దెబ్బకొట్టే రీతిలో రెండు పార్టీలు పని చేశాయి. సైద్ధాంతికంగా కలవకపోయినా ఒకే లక్ష్యంతో పని చేశాయి. బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ లు బీఆర్ఎస్ భుజం మీద తుపాకి పెట్టి ఒకరినొకరు దెబ్బకొట్టే రాజకీయాలు చేస్తున్నాయి. ఇందుకు కవిత బెయిల్ అంశాన్ని తమకు అనుకూలంగా మలుచుకుని రాజకీయ లబ్ధి పొందే రీతిలో వ్యూహాలు అమలు చేస్తున్నాయి. రాజకీయాల్లో ఓట్లు,సీట్లే ఆ పార్టీ బలాబలాలను నిర్దేశిస్తాయి కాబట్టి అయితే ఈ వ్యూహాత్మక పోరాటంలో ఏ పార్టీకి రాజకీయ లబ్ధి చేకూరుతుందో తెలియాలంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే. కవిత బెయిల్ విషయంలో రెండు పార్టీలు పరస్పర రాజకీయ విమర్శలు చేసుకుంటున్నా... మధ్యలో బీఆర్ఎస్ ను రాజకీయంగా డామేజ్ చేసే విషయంలో మాత్రం రెండు పార్టీలు కలిసి పని చేస్తున్నాయనే చెప్పాలి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ బీఆర్ఎస్ తిరిగి పుంజుకోకుండా ఉండేలా వ్యూహాత్మకంగా దెబ్బ తీసేందుకు బీజేపీతో మైత్రి ఉందని విమర్శలు చేస్తున్నారని తెలుస్తోంది. ఇది ఎంత వరకు నిజమో కాలమే సమాధానం చెబుతుంది. ఈ ప్రచారం ద్వారా బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ, బీజేపీ వ్యతిరేక ఓటు బ్యాంకు బీఆర్ఎస్ నుండి బయటకు వచ్చి తమతో కలిసేలా చేయాలన్న ఆలోచన ఈ ప్రచారం వెనుక దాగి ఉందనడంలో సందేహం లేదు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఉనికి లేకుండా చేస్తే ఆ పార్టీ మరింత బలహీనపడి కనుమరుగు అవుతుందన్నఆలోచనలో హస్తం నేతలు ఉన్నారు. ఐదేళ్ల పాటు అధికారంలో లేకుండా పార్టీని నడపడం సాధ్యం కాని పని అని ఈ విషయంలో కేసీఆర్ ను దెబ్బకొడితే ఆ పార్టీ పునాదులు కదులుతాయన్న వ్యూహంతో రేవంత్ రెడ్డి ఈ తరహా ప్రచారంతో సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక బీజేపీ వైపు నుంచి చూస్తే ఎప్పటి నుండో దక్షిణాదిన పార్టీని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ఉన్న కమలం నేతలకు తెలంగాణలో ఇప్పుడు ఉన్న రాజకీయ వాతావరణం మంచి అనుకూలంగా ఉన్నట్లు భావిస్తున్నారు. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు బీజేపీలో మరింత ఆశలు రేపాయనడంలో సందేహం లేదు. బీఆర్ఎస్ కు మద్ధతిచ్చే వర్గాలను తమ వైపు తిప్పుకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెస్, బీఆర్ఎస్ లను దెబ్బకొట్టేందుకు, ఆ తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పీఠం ఎక్కేందుకు మార్గం సుగమం అవుతుందన్న యోచనలో బీజేపీ వర్గాలు ఉన్నాయి. ఈ కారణంతో బీఆర్ఎస్ ను ఎంత బలహీనం చేస్తే ఆ స్థానంలో కమలం పార్టీ తో భర్తీ చేద్దామన్న వ్యూహం వారిది. అయితే కాంగ్రెస్, బీజేపీ పార్టీల వ్యూహాలు తెలిసినా. పదేళ్ల పాటు ఒంటి చేత్తో తెలంగాణ రాజకీయాలను శాసించిన బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కు మౌనంగా ఉండటం తప్ప ఇప్పటికిప్పుడు చేసేదేం లేని పరిస్థితి నెలకొంది. తన కుమార్తె కవితకు బెయిల్ రావడం వ్యక్తిగతంగాను, రాజకీయంగాను కేసీఆర్ కు కొంత ఊరటనిచ్చే విషయం. పార్టీ పరంగా చూస్తే వచ్చే ఎన్నికల నాటి వరకు తన పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోవడం తన ముందు ఉన్న పెద్ద టాస్క్. ప్రస్తుతం తనతో పాటు ఉన్న ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికి కేసీఆర్ ఏం చేస్తారన్నది వేచి చూడాలి. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై టెక్నికల్ గా అనర్హత వేటు పడేలా న్యాయస్థానాల ద్వారా విజయం సాధిస్తారా లేదా అన్నది చూడాలి. ఇక మరో పెద్ద టాస్క్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు. ఇందు కోసం కేసీఆర్ ఏం చేస్తారు అన్నది మరో ప్రశ్న. పార్టీ పటిష్టతకు, పార్టీ కమిటీల నిర్మాణం, పార్టీ బాధ్యతల పంపిణీ వంటి అంశాలు ప్రాధాన్యమైనవే. ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు పార్టీని అంటిపెట్టుకునేలా వారికి ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారో అన్నది కూడా కేసీఆర్ ముందున్న సమస్యలే. వచ్చే ఎన్నికల నాటికి పార్టీ బలోపేతం అయ్యేలా ఎలాంటి రోడ్ మ్యాప్ తయారు చేస్తారు. అటు బీజేపీ– ఇటు కాంగ్రెస్ పార్టీల వ్యూహాలను ఎదుర్కొని రాష్ట్రంలో మరో దఫా చక్రం తిప్పుతారా లేదా అన్నది కూడా బీఆర్ఎస్ చీఫ్ ముందున్న ప్రశ్నలే. అన్ని చక్కగా కుదిరినప్పుడు ఏ సమస్య అయినా సులువుగానే పరిష్కారం అవుతుంది. రాజకీయ వాతావరణం తమకు అనుకూలంగా లేనప్పుడే పార్టీ అధినాయకుడు ఆ వాతవరణం తమకు ఏలా అనుకూలంగా మార్చుకుంటారు అన్నదే.. నాయకుడి సంబంధించిన నాయకత్వ లక్షణాలను బయపెడుతోంది. ఉద్యమ రాజకీయాలతో పాటు, అధికార పీఠంలో పదేళ్లు ఉన్న కేసీఆర్ కు ఇవేమి తెలియనవి కావు. ఇక రానున్న రోజుల్లో ఎలాంటి నిర్ణయాలతో కేసీఆర్ ముందుకు సాగుతారో చూడాల్సిందే.

## 'నేతన్న చేయూత'కు రూ.90 కోట్లు

హైదరాబాద్: చేనేత కార్మికులలో పొదుపు భద్రతా భావాన్ని పెంపొందించుటకు ప్రవేశపెట్టిన నేతన్నకు చేయూత పథకానికి సంబంధించి గత ప్రభుత్వం బకాయి పెట్టిన నిధులతో పాటు ఎలాంటి బకాయిలు లేకుండా ముఖ్యమంత్రి చొరవతో ఏకమొత్తంగా రూ. 90 కోట్లను నేతన్నకు చేయూత కింద విడుదల చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంత్రి గురువారం నాడు ఒక ప్రకటనలో నేతన్నల చేయూత నిధుల వివరాలను వెల్లడించారు. ఈ పథకం సెప్టెంబర్ 2021 నాడు మొదలై ఆగస్టు 2024 న ముగియనుందని, ఈ నిధుల విడుదల ద్వారా 36,133 మంది చేనేత కార్మికులు లబ్ధిపొందుతారని తెలిపారు. ఈ పథకంలో చేనేత కార్మికులు ,అనుబంధ కార్మికులు తమ నెలసరి వేతనంలో 8 శాతం వాటా జమచేసినట్లైతే ప్రభుత్వం తమ వాటాగా 16 శాతంను పొదుపుఖాతాలో జమచేయడం జరుగుతుందని, ఈ మొత్తాలను వడ్డీతో సహా 3 సంవత్సరాల గడువు కాలం పూర్తికాగానే లబ్ధిదారులకు చెల్లించడం జరుగుతుందని మంత్రి తెలిపారు . దీనివలన ఒక్కొక్క చేనేత కార్మికుల 3 సంవత్సరాల గడువు కాలం పూర్తికాగానే వడ్డీతో సహా సుమారుగా రూ. 60,000 నుండి 1,29,000 వరకు లబ్ధిపొందనున్నారని మంత్రి తెలపారు. గత ప్రభుత్వం నేతన్నలను పట్టించుకోకుండా బకాయిపెట్టి వారి నోట మట్టికొట్టిందని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పథకం ముగిసే సమయానికి ముందే గత ప్రభుత్వం పెట్టిన బకాయిలతో పాటు ఎలాంటి బకాయిలు లేకుండా నేతన్నలకు సామాజిక భద్రత కలిగించాలనే ఉద్దేశ్యంతో నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడు కట్టుబడి ఉందని చెప్పడానికి ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే అని మంత్రి పేర్కొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన కవిత

హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్‌పై విడుదలైన బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత గురువారం తన తండ్రి, బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్‌ను ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కలిశారు. తన భర్త అనిల్, కుమారుడు ఆదిత్యతో ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు వెళ్లిన కవితకు, ఎర్రవల్లి గ్రామస్థులు మంగళహారతి పట్టి ఘనస్వాగతం పలికారు. అనంతరం కవిత తన తండ్రి కెసిఆర్ పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఐదు నెలల తర్వాత కుమార్తెను చూసి కెసిఆర్ భావోద్వేగానికి గురయ్యారు. బిడ్డను ఆప్యాయంగా అక్కున చేర్చుకుని ఆశీర్వదించారు. కవితను చూసి కెసిఆర్ ఆనందంతో ఉప్పొంగారు. కెసిఆర్ నివాసానికి కవిత వెళ్లడంతో అక్కడ సంతోషాలు వెల్లివిసిసాయి. తమ అధినేత సంతోషంలో భాగస్వామ్యులైన సిబ్బంది, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. కవిత రాక ఎర్రవెల్లిలోని కెసిఆర్ నివాసం కోలాహలంగా మారింది. తన తండ్రి కెసిఆర్‌ను ఆలింగనం చేసుకున్న ఫోటోను కవిత తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసారు. కవిత వెంట మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎంఎల్ఎ పాడి కౌశిక్‌రెడ్డి, పార్టీ నేతలు జీవన్‌రెడ్డి, ఇతర నేతలు ఉన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఉనికి కోసమే ఉత్తం దంపతులపై ఆరోపణలు...

**కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గ ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారు**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకట్ నారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి...**



అక్షరవిజేత కోదాడ. కోదాడ నియోజకవర్గంలో తన ఉనికిని కాపాడుకోవడం కోసమే మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ దంపతులపై ఆరోపణలు చేస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకట్ నారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి...అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ ఆగస్టు 15 తారీకు లోపు మూడు విడతలు పూర్తి చేసిందని, రైతుల కళ్ళల్లో ఆనందం చూసి ఓర్వలేని ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ ఎక్కడ రైతులు ఇక టిఆర్ఎస్ ను మర్చిపోతారు అనే ఉద్దేశంతో... లేనిపోని లెక్కలు తోటి రైతులను అయోమయానికి గురి చేసేందుకు అడ్డదారులుతొక్కుతుందన్నారు. కోదాడ ఎమ్మెల్యే ,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండటం లేదంటూ చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి తన హయాంలో సాధించింది ఏమిటంటే మట్టిదందా, ఇసుక దందా ,గంజాయి దందా తప్ప తాను చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. నీ హయాంలో ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో భయం భయంగా బతికారని ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రశాంతంగా జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బహుజనులకు ఎప్పుడు అండగా ఉందని, కానీ నువ్వు గత ఎన్నికల్లో బహుజన వాదంతో గెలిచి నాటి బహుజన బిడ్డ మున్సిపల్ చైర్మన్ ను పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద అవమానపరిచి సంఘటన నియోజకవర్గం ప్రజలకు ఇంకా గుర్తే ఉందన్నారు. హైడ్రా చట్టం ముందు ప్రయోగించింది కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లం రాజు అనే విషయం నీకు తెలియదా అని ప్రశ్నించారు. ఇకనైనా మల్లయ్య యాదవ్ తన పద్ధతిని మార్చుకొని కోదాడ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వానికి సలహాలు సూచనలు అందిస్తే బాగుంటుందని, అర్థరహితమైన ఆరోపణలను చేస్తూ నియోజకవర్గం ప్రజల మధ్య చులకన కావద్దని సూచించారు.

# గ్రామీణ స్థాయిలో బిజెపి సభ్యత్వ నమోదుకు నాయకులు కృషి చేయాలి...

**పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్..**



అక్షర విజేత,పెద్ద శంకరంపేట:పెద్ద శంకరంపేట్ భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గ్రామీణ స్థాయిలో బిజెపి సభ్యత్వ నమోదుకు నాయకులు కార్యకర్తలు విశేషంగా కృషి చేయాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ పేర్కొన్నారు... గురువారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి రాష్ట్ర స్థాయి పిలుపుమేరకు ప్రతి బూతులో 200 మందికి పైగా తగ్గకుండా సభ్యత్వ నమోదు చేయించాలన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలన్నారు.. మెదక్ జిల్లాలో పెద్దశంకరపేట మండలంలో అత్యధిక స్థాయిలో బిజెపి పార్టీలో సభ్యత్వం చేయించేలా ప్రణాళికలు రూపొందించుకొని కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు.. బిజెపిలో సభ్యత్వం పొందడానికి 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని పేర్కొన్నారు.. సెప్టెంబర్ రెండవ తేదీ నుండి సభ్యత నమోదు ప్రారంభమవుతుందని వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్ మంగలి కృష్ణ సుభాష్ అంజయ్య సురేష్ విజయ్ కుమార్ రాజు తదితరులు ఉన్నారు.

# నాట్యాచార్య బ్రహ్మాజీకి కళా రత్న అవార్డు

అక్షర విజేత, మధిర పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు నాట్యాచార్యుడు బ్రహ్మాజీకి ప్లానెట్-డి 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వారి ప్రతిభకు, మధిర ప్రాంతం నుండి జిల్లా ,రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎందరినో కళాకారులను తీర్చిదిద్ది అనేక ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించి, డీషో వాటి ప్రతిష్టాత్మకమైన టీవీ షోలో సైతం తమ యొక్క శిష్యుల ద్వారా ప్రతిభను కనబరిచి, యువత సినీ, టీవీ షోలో అవకాశాలు పొంది మధిర ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చే విధంగా కృషిచేసిన మధిర నాట్యగురు, నాట్యాచార్య బ్రహ్మాజీకి ముఖ్యఅతిథులు ఏఎస్పీ రాందాస్, డా.రమేష్లు విశిష్ట అసోసియేషన్ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మణుగూరు అధ్యక్షులు రాయల నాగరాజు, మాస్టర్లు పొదిల శ్యామ్, ఉమ, వినయ్, ప్రవీణ్, నృత్యగురువు రమణీసిద్ధి తదితరుల చేతులమీదుగా కళారత్నఅవార్డును ఇచ్చి ఘనంగా సత్కరించారు. తెలంగాణ డ్యాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాసరి ప్రవీణ్ కుమార్ జ్యోతి నిర్వహణలో జరిగిన టాలెంట్ అవార్డ్స్ ప్రదానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని ఆయా రంగాల్లో అర్హత ప్రతిభ కలిగిన పలువురిని ఎంపికచేసి విద్యారత్న, సేవారత్న, గానకోకిల, గ్రాండ్ మాస్టర్, సూపర్ టాలెంట్కిడ్, కళారత్న అవార్డులతో సన్మానించి ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో డ్యాన్స్ మాస్టర్లు పాల్గొన్నారు.




# ఆగస్టు 31 నే పంపిణీ....

**తుని నియోజకవర్గం శాసన సభ్యురాలు దివ్య.........**



అక్షర విజేత కోటనందూరు.ప్రతి నెలా 1వ తేదీన పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఈనెల 31వ తేదీనే (శనివారం) పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఎమ్మెల్యే యనమల దివ్య చెప్పారు. సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడం, ఆ రోజు ఉద్యోగులకు సెలవు దినం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారని ఆమె చెప్పారు గ్రామాల్లో లేకపోవడం వల్ల సామాజిక పెన్షన్లు ఆగస్టు 31వ తేదీన తీసుకోని వారికి తరువాత పింఛను అందిస్తారని. ఏ కారణం చేతనైనా 31వ తేదీన పెన్షన్లు అందకపోతే సెప్టెంబర్ 2వ తేదీన (సోమవారం) అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని ఎమ్మెల్యే చెప్పారు.

# కొడవటూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం.




అక్షర విజేత బచ్చన్నపేట:బచ్చన్నపేట మండలం కొడువటూర్ గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద ఎల్. వి.ప్రసాద్. నేత్ర వైద్యశాల వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని తమ కంటి సమస్యలు వైద్యులకు చూపించుకోవడం జరిగింది. అవసరం అయితే ఉచితంగా కంటి ఆపరేషన్ కూడా చేస్తాము అని గ్రామస్తులకు వైద్యులు తెలియజేయడం జరిగింది.

# చాంద్ ఖాన్ మక్త గ్రామస్తులకు ముత్యాల తలంబ్రాల పంపిణి

**రామకోటి రామరాజు కృషి అమోఘమని గ్రామస్తుల సన్మానం**



అక్షర విజేత గజ్వేల్ :సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని శ్రీరామకోటి భక్త సమాజం చేస్తున్న సేవకు గాను 100కిలోల ముత్యాల తలంబ్రాలను భద్రాచల దేవస్థానం అందించింది. వీటిని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మంది భక్తులే లక్ష్యంగా పంపిణి చేస్తున్నారు. గురువారం నాడు వర్గల్ మండలం చాంద్ ఖాన్ మక్త గ్రామస్తులకు హనుమాన్ మందిరం వద్ద ముత్యాల తలంబ్రాల విశిష్టత తెలియజేసి భక్తులకు అందజేశారు. సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడి గ్రామస్తులందరు కూడ పెద్ద ఎత్తుల రామనామాన్ని స్మరిస్తూ గోటితో ఒడ్లను ఓలిచి భద్రాచల కల్యాణనికి అందించారు. వారి రామ భక్తి అమోఘం అన్నారు. అందుకే తిరిగి వారికీ కల్యాణ ముత్యాల తలంబ్రాలు అందిస్తునన్నారు. ఈ సందర్భంగా తలంబ్రాలు అందుకున్న భక్తులు మాట్లాడుతూ రామకోటి రామరాజు కృషి, పట్టుదల వల్ల మా గ్రామానికి మొదటి సారిగా ముత్యాల తలంబ్రాలు రావడం మా అదృష్టం అని రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.

# నూతన ఎమ్మార్వో ను సన్మానించిన గుడ్ల శ్రీనివాస్

అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజవర్గం బడంగ్ పేట్ లో బాలాపూర్ మండల ఎమ్మార్వో గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో ఇందిరా మేడం ని కలసి శాలవతో సన్మానించి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు గుడ్ల శ్రీనివాస్ , కర్రె రమేష్, కర్రె ఉమాకాంత్, కర్రె సురేష్, పుట్టగాళ్ల శ్రీనివాస్ తదితరులు గుడ్ల శ్రీనివాస్ కొన్ని సమస్యలు ఎమ్మార్వో దృష్టి కి తీసుకవేళ్లారు మేడం సానుకూలంగా స్పందించారు మీ సమస్యలు మా దృష్టికి తెచ్చారు నేను అని విషయాలు తెలుసుకొని మా సిబ్బంది తో మాట్లాడి మీకు న్యాయం చేస్తాను అని తెలియజేశారు వారికి దావూద్ ఖాన్ సర్వే నెంబర్ 02 భూ బాధితుల తరుపున ధన్యవాదాలు తెలిపారు గుడ్ల శ్రీనివాస్



# వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి...



పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్..

అక్షర విజేత,పెద్ద శంకరంపేట్: వినాయక చవితి పండుగ పురస్కరించుకొని గురువారం నాడు పెద్ద శంకరంపేట మండల పరిధిలో నీ ఉత్తులుర్ గ్రామంలో ఎస్సై శంకర్ వివిధ కులాల పెద్దలు, రాజకీయ నాయకులతో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శంకర్ మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలన్నారు. వినాయక మండపాల వద్ద భారీ శబ్దాలు వచ్చే బాక్సులకు అనుమతి లేదన్నారు. ప్రతిరోజు గణేష్ మండపాల వద్ద సభ్యులు రోజుకు ఇద్దరు వాలంటరీగా బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున నిమజ్జనం సమయంలో డీజే సౌండ్స్ పెట్టవద్దన్నారు. వర్షాల నేపథ్యంలో చెరువులు, కుంటల వద్దకు ఈత వచ్చిన వారు మాత్రమే వెళ్లాలన్నారు. కరెంట్ వైర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలాంటి ఘర్షణలకు చోటు లేకుండా శాంతియుత వాతావరణం లో పండగలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట పోలీస్ సిబ్బంది నాయకులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

విశ్రాంత ఉద్యోగుల సమూహిక జన్మదిన వేడుకలు

రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ. సీతారామయ్య

అక్షరవిజేత కోదాడవిశ్రాంత ఉద్యోగులు సమస్యలకు



దూరంగా ఉంటూ వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్ లో ఆగస్ట్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి.శ్రీనివాసరావు అధ్యక్షతన సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని అన్నారు.అనంతరం నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి.బొల్లు.రాంబాబు, విద్యాసాగర్, అమృత రెడ్డి,భ్రమరాంబ,శోభ, పందిరి.రఘువరప్రసాద్, గడ్డం. నరసయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఉచిత విద్యుత్, వర్తింప చేయాలి.

హైదరాబాద్బేగంపేట లోని జవహర్ జనతా, భర్తన్ కాంపౌండ్ లలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం పర్యటించారు. విద్యుత్ బిల్లులు, నల్లా బిల్లులు చెల్లించాలంటూ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానికులు పిర్యాదు చేసారు. తలసాని మాట్లాడుతూ జీరో విద్యుత్ బిల్లు, ఉచిత నీటి సరఫరా చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. బిల్లులు చెల్లించాలని పేద ప్రజలను ఇబ్బంది పెట్టడం తగదని అన్నారు. అర్హులైన వారు బిల్లులు చెల్లించొద్దు. సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణ ను నిత్యం పర్యవేక్షించాలని అన్నారు.

# భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కార్యదర్శి డాక్టర్ రానా ప్రతాప రెడ్డి

అక్షర విజేత నర్సంపేట/ భారతీయ జనతా పార్టీ నర్సంపేట మండల సభ్యత్వ నమోదు కార్యక్రమ వర్క్ షాప్ ను నర్సంపేట నియోజకవర్గం పార్టీ ఆఫీస్ లో నిర్వహించడం జరిగింది.. రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ సభ్యత్వ ప్రముఖ్ వడ్డేపల్లి నరసింహా రాములు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై మాట్లాడుతూ. జాతీయవాదాన్ని సిద్ధాంతంగా, దేశ రక్షణను లక్ష్యంగా భావించి ముందడుగు వేస్తున్న భారతీయ జనతా పార్టీ తలపెట్టిన 2024 సభ్యత్వ నమోదు మహాయజ్ఞంలో చేరి వికసిత భారత్ నిర్మాణంలో భాగస్వాములు అవ్వండి.సెప్టెంబర్ మొదటివారం నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భారతీయ జనతా పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో పనిచేసి నర్సంపేట మండలం లో అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో 200 సభ్యత్వలకు తగ్గకుండా చేయాలని రాష్ట్ర పార్టీ ఆదేశించిందని తెలిపారు.100 సభ్యత్వాలు చేసిన వారికే క్రియాశీల సభ్యత్వం వస్తుందని ప్రతి ఒక్కరూ ప్రతి పోలింగ్ బూత్ లో సభ్యత్వాలు చేయాలన్నారు. గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులుగా



ఎన్నుకోబడాలంటే పార్టీ ద్వారా ప్రజా సమస్యలపై పోరాడాలి... పార్టీ ద్వారా మనం చేసిన పోరాటాన్ని ప్రజలకు వివరించి సభ్యత్వాలు చేయాలన్నారుఈ కార్యక్రమంలో..... వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామ్ చందర్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యువ మోర్చా కన్వీనర్ ఆముదాల రమేష్, మండల సభ్యత్వ ప్రముక్ తనుగులు అంబేద్కర్ ,మండల ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి రాము, గంధం రాజు గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గోలి యుగేందర్ యువ మోర్చా మండల అధ్యక్షులు వీరన్న మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగా అభివృద్ధిలో విద్యార్థి సంఘాల పాత్ర కీలకం

అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

అక్షర విజేత, కరీంనగర్:భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెల 12, 13, 14 తేదీలలో నిర్వహించే రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాల పోస్టర్ ను ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి వావిలాలపల్లి జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులపై ప్రభుత్వాలకు విద్యాసంస్థల యజమాన్యాలతో చర్చించడంలో విద్యార్థి సంఘాల పాత్ర కీలకమైందని కొనియాడారు. విద్యారంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చర్చలు జరిపి విద్యారంగా అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలతో విద్యారంగ అభివృద్ధి కోసం భారతదేశం యొక్క పరిస్థితులకు అనుగుణంగా విద్యారంగాన్ని చర్చించి, అభివృద్ధి పరచాలన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యారంగాన్ని మార్చాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేసినప్పుడే సమాజం అభివృద్ధి జరుగుతుందని విద్యారంగంపై పరిశోధనలు పెంపొందించే




విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కొనియాడారు. విద్యార్థి సంఘాలు కేవలం ఆందోళన కార్యక్రమాలు కాకుండా విద్యా రంగం పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ చర్చ జరిపి సామాజిక అంశాల పట్ల కూడా స్పందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంద గణేష్, రాహుల్, జిల్లా నాయకులు సంపత్, గణేష్, అరుణ్ నితిన్ గీతాంజలి, వంశీ, రమేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు .

# మినీ ఇండోర్ స్టేడియం నూతన నిర్మాణ పనుల ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే జారే

ముఖ్య అతిథులుగా.ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలో జంగారెడ్డిగూడెం రోడ్డులో గల సాయిబాబా ఆలయం పక్కన ప్రభుత్వ ఖాళీ స్థలంలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన. ఇండోర్ మినీ స్టేడియం నూతన నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని. ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి.స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ. పూజా కార్యక్రమం చేసి శంకుస్థాపన చేశారు. అలాగే మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో కలసి తెలుగు భాషా దినోత్సవం మరియు హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్చంద్. జయంతిని. పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగ వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి. ఘన నివాళి అర్పించి విద్యార్థులతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,జూపల్లి రమేష్. తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. సుంకవల్లి వీరభద్రరావు.చిన్నంశెట్టి సత్యనారాయణ.నంద్రు రమేష్. పణి. నవీన్. క్రీడాకారులు, పలు పాఠశాలలకు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



# సమస్యలు పరిష్కరించాలని సీఎంకు వినతి

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికాగజ్ నగర్ మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన సీఎం త్వరలో కార్మీకుల సమస్యలు పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసు రత్నం, బోగె ఉపేందర్ ఉన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఘనంగా తెలుగు భాష జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలు



అక్షర విజేత పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో తెలుగు శాఖ మరియు. క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ అధ్యక్షతన రెండు కార్యక్రమాలను. ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ, తెలుగు భాష గొప్పతనం గిడుగు రామ్మూర్తి. వ్యవహారిక భాషకు చేసిన సేవలు కొనియాడారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలుగు విభాగం సహాయచార్యులు డాక్టర్ స్వరూపారాణి మాట్లాడుతూ, మాతృభాష తీయనైనది మధురమైనది తెలుగు భాష అతిపెద్ద వర్ణమాల కళ్ల వంటిది,పరాయి భాష కళ్ళజోడు వంటిదని. గిడుగు రామ్మూర్తి. వ్యవహారిక భాష పుట్టుపూర్వోత్తరాలు అన్ని క్లుప్తంగా వివరించారు. క్రీడా సహాయ చార్యులు పొట్ల పువ్వు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని. మన కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం చాలా గర్వకారణంగా ఉందని అన్నారు.నా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం నా కర్తవ్యం" అన్న ధ్యాన్ చంద్ మాటల స్ఫూర్తితో విద్యార్థులందరూ. క్రీడల్లో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జై మాధవి. హిందీ ఆచార్యులు టి అరుణకుమారి పారేల్లి శ్రీనివాస్. కోటగిరి రాంబాబు. శ్రీదేవి. దీపిక. విమల. హారిక లీల. సౌమ్య. విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

# విద్యార్థులకు ఏది భద్రత..?



అక్షర విజేత, నందిపేట్ : నందిపేట్ మండలంలో పేరుపొందిన స్కూల్ గా పల్గుట్ట మోడల్ స్కూల్ పిల్లలకు ఎక్కడ ఉంది భద్రత బస్సుల్లో సీట్లు దొరకక ఇబ్బంది పడుతూ వెళ్తున్న వైనం ఇందులో తప్పు ఎవరిది పిల్లలదా లేక అధికారులదా ఇది ఇలా ఉంటే స్కూలు వదలగానే టీచర్స్ వెళ్ళిపోతున్నారు. వారు వెళ్లగానే సాయంత్రం పూట స్కూలు దగ్గర ఆకతాయిల బెడద ఎక్కువగా ఉన్నది. మైనర్లు బైకులు వేసుకెళ్తూ అక్కడ ఉన్న పిల్లల్ని పెద్దలని ఇబ్బందికి గురి చేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం వేళల్లో స్కూల్ పిల్లలకు ఆకతాయిల బెడద లేకుండా పోలీసులు కలగజేసుకొనీ పెట్రోలింగ్ చేస్తే బాగుంటుందని వాపోయారు.

అరకోరగా మధ్యాహ్న భోజనం...

నందిపేట్ మోడల్ స్కూల్ లో అరకోరగా మధ్యాహ్న భోజనం వంటకాలు జరుగుతున్నాయి. అందులో నాణ్యత లోపించడంతో సగం మంది పిల్లలు ఇంటి నుంచి టిఫిన్ బాక్సులు తెచ్చుకుంటున్నారు. దీనిని పట్టించుకుండే నాథుడే లేడు. కనీసం త్రాగడానికి మినరల్ వాటర్ కూడా లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. ఇదిలా ఉండగా ఓ సారు గారికి ఓ పేరెంట్స్ వెళ్లి అడగగా మేమేం చేయాలి మేము కూడా కొనుక్కొని తాగుతున్నాము అని సమాధానం ఇచ్చాడు. దీనికి బాధ్యులు ఎవరు, ఏం చేయాలి పరిస్థితి ఏంది అని వాళ్లకు క్వశ్చన్ మార్క్ పిల్లల భవిష్యత్తు కోసం తక్షణ చర్యలు చేపట్టాలని పిల్లల తల్లిదండ్రులు ఆశిస్తున్నారు.

# ఏఎంసి పాలకవర్గ ప్రమాణ స్వీకారం

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.

అక్షర విజేత, మానకొండూరు:గురువారం మానకొండూరు నియోజకవర్గం, ఇల్లంతకుంట, బెజ్జంకి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్, పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ..మానకొండూరు నియోజకవర్గంలో మొట్ట మొదటి మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకారం చేస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయిన పార్టీ జెండా మోసి పని చేసిన ప్రతి కార్యకర్తకు ఈరోజు అవకాశం కల్పించామని, అవకాశం రాని నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా బాధపడవద్దు ఇంకా రాబోయే రోజుల్లో ఇతర నామినేటెడ్ పదవులు మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు వస్తాయని, రైతుల సమస్యలపై అవగాహన ఉన్నవారికి నేడు పదవులు కల్పించామని, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు రైతుల సంక్షేమం కోసం పనిచేస్తూ..వారికి అందుబాటులో ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ కనుకనే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఎవరు చేయని విధంగా ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేశారని, ఇంకా కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదు వారికి కూడా తొందర్లనో మాఫీ జరుగుతుందని, ఎవరు కూడా ఆధైర్య పడద్దని అన్నారు. అనంతరం ఛైర్మన్, వైస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్టియు నూతన కార్యవర్గం ఏర్పాటు

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన బాల్కొండ మండల పరిషత్ సమావేశం హాలులో మండల పిఆర్టియు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. పిఆర్టియు మండల సర్వసభ్య సమావేశంలో పిఆర్టియు ఉపాధ్యాయుల అందరి అభిప్రాయం మేరకు బాల్కొండమండల పిఆర్టియు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బాల్కొండ నూతన పిఆర్టియు మండల అధ్యక్షులుగా వేల్పూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం ప్రతాపరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా పిల్లి గోపి, కార్యదర్శిగా రాజేశ్వర్, మహిళా ఉపాధ్యక్షురాలుగా విద్యలను ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. నూతన పిఆర్టియు అధ్యక్ష కార్యవర్గ సభ్యులను, పిఆర్టియు ఉపాధ్యాయుల బృందం పూలమాలలు వేసి, శాలువలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు పి.మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలన్నిటిని త్వరలోనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర, వివిధ మండలాల పిఆర్టియు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఆనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కు శంకుస్థాపన

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికాగజ్ నగర్ పట్టణంలోని న్యూ మారుతి నగర్ లో ఆనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్



కు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..రూ.25లక్షల అంచనాతో నిర్మించనున్న ఈ క్లినిక్ వలన పట్టణంలో ఉన్న కుక్కల బెడద నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. కుక్కలకు క్లినిక్ లో స్టెరిలైజేషన్నిర్వహించి వదిలేస్తారని, దానివలన కుక్కల సంతతి అరికట్టవచ్చన్నారు.

# కాగజ్ నగర్లో రేపు జిల్లా స్థాయి కరాటే పోటీలు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికాగజ్ నగర్ పట్టణంలోని ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్ లో ఈ నెల 30న జిల్లా స్థాయి కరాటే పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధానకార్యదర్శి సాంబశివరావు తెలిపారు. అండర్ 14, 17 విభాగాల్లో జిల్లా స్థాయి ఎంపికపోటీలు ఉంటాయని, ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు బోనఫైడ్ సర్టిఫికెట్ తో హాజరుకావాలని కోరారు.

# మోడల్ స్కూల్ ను సందర్శించిన అదనపు కలెక్టర్



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికాగజ్ నగర్ పట్టణంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ ను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ సందీప్ తివారి స్కూల్లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థుల అవసరమైన వైద్యసేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా ఉపవైద్యాధికారి వైద్యసిబ్బంది ఉన్నారు.

# కేసీఆర్ ను కలిసిన కవిత

హైదరాబాద్ఎర్రవెల్లిలోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసానికి ఎమ్మెల్సీ కవిత చేరుకున్నారు. భర్త, కుమారునితో కలిసి వచ్చిన ఆడబిడ్డకు పుట్టినింటిలో ఆత్మీయ ఆహ్వానం లభించింది. కన్నబిడ్డను చూడగానే తండ్రి కేసీఆర్ భావోద్వేగానికి గురైయారు.జైలు నుంచి బెయిల్ పై బయటకొచ్చిన బిడ్డను చూసి కేసీఆర్ కళ్ళలో ఆనందం కనిపించింది. తండ్రి పాదాలకు నమస్కరించిన కవిత ను ఆప్యాయంగా అక్కున చేర్చుకుని కేసీఆర్ ఆశీర్వదించారు.

## యూనియన్ సభ్యుల విహారా యాత్ర

**అక్షర విజేత, మాక్లూర్ :** గ్రామంలో విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేస్తుంటారు. సొంతంగా ట్రాక్టర్లను



కొనుగోలు చేసిన 40మంది స్థానిక యజమానులు ఒక యూనియన్ గా మారారు. ఒక పక్క తమతోపాటు ఇతర రైతుల వ్యవసాయ పనులు చేస్తూనే మరోపక్క సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ప్రతి ఏటా గ్రస్తులందరికి అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి తమ సేవభక్తిని చేరుకుంటారు. ఈ సంవత్సరం అందరూ కలిసి అయోధ్య రామయ్యాను వేడుకునేందుకు బస్సులో బయలు దేరారు. పంటలు పచ్చగా పసిడిసిరులు కురిపించాలని, గ్రామస్తులందరికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుణ్ణి వేడుకున్నట్లు సభ్యులు తెలిపారు.

## కుమార్తె రాకతో భావోద్వేగానికి గురైన కేసిఆర్

**అక్షర విజేత గజ్వేల్ :**మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామ సమీపంలో ఉన్నటువంటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



వ్యవసాయ క్షేత్రానికి కెసిఆర్ తనయ అయిన ఎమ్మెల్సీ కవిత తన భర్త కుమారుడితో చేరుకున్నారు. గత ఐదు నెలల నుండి ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో తిహార్ జైల్లో ఉంది ఇటీవల బెయిల్ మీద బయటకు వచ్చింది. అక్రమ నిర్బంధం నుండి బయటకు వచ్చిన తనయను చూసి బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. ఇంటికి వచ్చిన కుమార్తెకు  స్థానిక సిబ్బంది గుమ్మడికాయతో దిష్టి తీసి స్వాగతం పలికారు. అనంతరం గులాబీ అధినేత కేసిఆర్ పాదాలకు నమస్కరించి ఎమ్మెల్సీ కవిత ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఎమ్మెల్సీ కవితను కేసీఆర్ ఆశీర్వదించి బాగోగులు అడిగి తెలుసుకొని హక్కున చేర్చుకున్నారు. చాలా కాలం తర్వాత గులాబీ అధినేత ఉత్సాహంతో కనబడడంతో, పార్టీ ముఖ్య నేతలు మరియు కుటుంబ సభ్యులు సంతోష వెల్లువలో భాగస్వాములయ్యారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎంపీ పర్యటన

**ఖమ్మం**ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా సుజాతనగర్ మండలంలోని సర్వారం గ్రామానికి ఉదయం 10 గంటలకు చేరుకుంటారని పేర్కొన్నారు. అనంతరం సింగభూపాలెం, రాఘవపురం, సుజాతనగర్లలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుసుకుంటారని తెలిపారు. ఆ తర్వాత కొత్తగూడెం (విద్యానగర్) లోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తారు. తర్వాత కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఎంపీ పర్యటన కొనసాగుతుందని పేర్కొన్నారు. సాయంత్రం 4:30 గంటలకు రామవరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వెళ్లి.. తన భారీ విజయానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతారు. అనంతరం గౌతమ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఎంపీ రఘురాం రెడ్డి సమావేశమవుతారని. ఆయా ప్రాంతాల ప్రజల సమస్యలు తెలుసుకుంటారని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# షీ టీమ్ అవగాహన సదస్సు

**అక్షర విజేత, నందిపేట్ :** నందిపేట్ మండలంలో శ్రీ సాయి కాలేజీలో గురువారం షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ కాలేజీ లైఫ్ అనేది ఎంతో గొప్పది మీరు సక్రమమైన మార్గంలో నడుస్తూ ఎటువంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సక్రమమైన మార్గంలో నడుస్తూ మీ గమ్యాన్ని చేరుకోవాలి. మన కాలేజీలో ఎటువంటి అక్రమ కార్యకాలపాలకు తావు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండి ముందుకెళ్లాలి. ఉపాధ్యాయుల పట్ల స్నేహభావంతో అంకితభావంతో వినయ విధేయతలతో ఉండాలని సూచించారు. షీ టీమ్ అధికారి మాట్లాడుతూ ఆడవారిపట్ల దురుసుగా ప్రవర్తించవద్దని వారికున్న స్వేచ్ఛను కాపాడాలని, వారి పట్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసే బాధ్యత కూడా ప్రతి ఒక్కరికి ఉందన్నారు. అంతే కాకుండా ఆడవారిపై జరిగే దారుణాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఆడ మగ అనే తేడా లేకుండా అందరు సోదర సోదరీమణుల భావంతో కలిగి ఉండాలి. మీకు ఈ టీజింగ్ గాని ఎటువంటి సమస్యలు ఉన్న హెల్ప్ లైన్ నెంబర్ 8712659795



అండ్ 100 కు కాల్ చేయాలని, కాల్ చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నాగ సురేష్ మాట్లాడుతూ మీరు బాగా చదివి ఉన్నత స్థాయిలో ఉంటేనే మాకు ఆనందం విలువ అని పేర్కొన్నారు. మీరు వినయ విధేయతలతో ఉండి కళాశాలకుమంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎస్సై హరిబాబు, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, షీ టీమ్ సబ్ డివిజన్ కానిస్టేబుల్ విగ్నేష్, సుమతీ, పోలీస్ సిబ్బంది గంగ నరసయ్య, మనోజ్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్కిల్ ఇన్స్ పెక్టర్ల బదిలీల పై సందిగ్ధత

**-కమిషనరేట్ పరిధిలో పోస్టింగ్ ల బదిలీ రద్దయినట్లేనా?**

**-మళ్ళీ అక్కడే పోస్టింగ్ లు తెచ్చుకుంటామని ధీమాలో సిఐలు**


**-నేతల చుట్టు చక్కర్లు**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆగస్టు మాసంలో జరిగిన ఏడుగురు సిఐల బదిలీ, 8 మందికి పోస్టింగ్ ల వ్యవహారం ఎటు తేలడం లేదు. ఈ మేరకు ఈ నెలలోనే మల్టీజోన్ -1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లాలో ఏడుగురు సిఐలకు స్థానచలనం కలిగింది. మొత్తం 8 మందికి పోస్టింగ్ లు ఇచ్చారు. కానీ ఏం జరిగిందో తెలియదు అవి ఆకస్మాత్తుగా నిలిచిపోయాయి. ప్రస్తుతం బదిలీల జాబితాలో ఉన్న వారు ఎక్కడ పని చేస్తున్న వారు అక్కడే పనిచేయాలని యధాతథ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే బదిలీల వెనుక రాజకీయ హస్తం ఉందనే కారణంతోనే వాటిని నిలుపుదల చేశారని ప్రచారం జరిగింది. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో డ్యూటీని ఎంజాయ్ చేస్తున్న సిఐలు తమ పోస్టింగ్ ల కోసం అధికార పార్టీ నేతల శరణు చొచ్చినట్లు తెలిసింది. మూడేళ్ళుగా సిఐలుగా పని చేస్తున్న వారు, రెండేళ్లుగా నిజామాబాద్ లోనే పోస్టింగ్ లు చేస్తూ ట్రాన్స్ ఫర్ కానీ వారు ఇక్కడే పోస్టింగ్ ల కోసం గతంలో బీఆర్ఎస్ నాయకుల ప్రాపకంలో పని చేశారు. ఇప్పుడు వారే కాంగ్రెస్ నేతలను కలిసి పోస్టింగ్ కోసం ఒత్తిళ్లు చేస్తున్నట్లు తెలిసింది. గత ప్రభుత్వ హయంలో ఎమ్మెల్యేలకు 5 లక్షల నుంచి 10 లక్షలు ఇచ్చి పోస్టింగ్ తెచ్చుకున్న వారు దాని రికవరీ కోసం పోలీస్ స్టేషన్ లను సెటిల్ మెంట్ అడ్డాలుగా మార్చారు. నిజామాబాద్ పోలీసు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కల్మేశ్వర్ పోలీసింగ్ పై నజర్ వేసి వ్యవస్థను గాడిలో పెట్టారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ కోసం ఎవరిని ఖతారు చేయకుండా శాంతిభద్రతల పర్యవేక్షణకై ప్రాధాన్యతను ఇచ్చారు. ఈ నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన నాయకులతో ఢీ అంటే ఢీ అన్నారు. కానీ పోస్టింగ్ ల విషయానికి వచ్చే సరికి నిజామాబాద్ లో పని చేస్తున్న వారు ఇతర ప్రాంతాల నుంచి నిజామాబాద్ కు రావాలనుకుంటున్న వారు అధికార పార్టీ నాయకులతో సిఫారసులు చేయించుకోవడంతోనే వాటిని సీపీ నిలుపుదల చేయించారనే ప్రచారం జరిగింది. పక్షం రోజులుగా ఎక్కడివారు అక్కడే పని చేస్తుండగా తాజాగా మళ్లీ పోస్టింగ్ లు ఇస్తారనే ప్రచారం జోరందుకుంది. జిల్లాలో బదిలీ అయిన వారు పాత ఉత్తర్వులు వస్తాయని, తాము కోరుకున్న చోటుకు వెళ్తామని ధీమాతో ఉన్నారు. వినాయకచవితి ఉత్సవాలు ముగిసిన వెంటనే పాత ఉత్తర్వులు వస్తాయని చెప్పుకుంటున్నారు. కానీ నిజామాబాద్ పోలీసు కమిషనర్ గా కల్మేశ్వర్ ఉన్నంత వరకు నేతల సిఫారసులు పని చేస్తాయా? లేవా? అన్నవి వేచి చూడాల్సిందే.

# యధేచ్ఛగా బెల్ట్ షాప్...

## పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారని, అక్రమ బెల్ట్ షాపును గ్రామంలో నుండి తొలగించాలని స్థానిక రామన్నపేట గ్రామ స్థానికులు జిల్లా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారికి గత నెల 27న ఫిర్యాదు చేశారు. జిల్లా ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారికి ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నప్పటికీ మోర్తాడ్, భీంగల్ ఎక్సైజ్ శాఖ కార్యాలయాలు ఉన్నప్పటికీ పట్టించుకోకపోవడం వల్ల బెల్ట్ షాపు యధేచ్ఛగా కొనసాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ బెల్ట్ షాపును వేలం వేయగా అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి టెండర్లోబెల్ట్ షాపును దక్కించుకొని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపు యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని, బెల్ట్ షాపును గ్రామంలో నుండి తొలగించాలని అదే గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు, స్థానికులు జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా పట్టించుకున్న నాధుడు లేడని స్థానికులు వాపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత, సీ.ఎం. రేవంత్ రెడ్డి ఎక్సైజ్ శాఖ రాష్ట్ర అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామాలలో బెల్ట్ షాపులు కొనసాగకూడదని, ఒకవేళ గ్రామాలలో మద్యం బెల్ట్ షాపులు కొనసాగితే తొలగించాలని ఆయా జిల్లాల ఎక్సైజ్ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆదేశాలు జారీ చేశారు అని గ్రామస్తులు పేర్కొన్నారు. సాక్షాత్తు సీ.ఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను సైతం ఎక్సైజ్ అధికారులు బేకాతర్ చేస్తూ, బెల్ట్ షాపుల నిర్వాకుల వద్ద ముడుపులు తీసుకుంటూ, చూసిన చూడనట్లుగా, తెలిసినా తెలియనట్లుగా వ్యవహరించడం గ్రామాలలో బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ధైర్యంగా ముందుకు వచ్చి జిల్లా ఎక్సైజ్ అధికారికి బెల్ట్ షాప్ పై ఫిర్యాదు చేసిన, స్థానిక మోర్తాడ్, భీంగల్ ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. గ్రామాలలో మద్యాన్ని నిషేధించి ప్రశాంతమైన పల్లెలుగా తీర్చిదిద్దెందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తుంటే, ఎక్సైజ్ అధికారుల ముడుపుల పేరాశ వల్ల బెల్ట్ షాపు ఫిర్యాదు చేసిన నెల రోజులు గడిచినప్పటికీ కొనసాగుతుందని స్థానికులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు మేల్కొని, జిల్లా ఎక్సైజ్ ఉన్నత అధికారి ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామంలో గల బెల్ట్ షాపును వెంటనే తొలగించాలని రామన్నపేట గ్రామ స్థానికులు పేర్కొంటున్నారు. లేనియెడల హైదరాబాదులోని ప్రజా దర్బార్ లో ఫిర్యాదు చేస్తామని స్థానికులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా జిల్లా ఎక్సైజ్ ఉన్నత అధికారి ప్రత్యేకత తీసుకొని బెల్ట్ షాపులను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# తూతూ మంత్రంగా సర్వే చేపడుతున్న అధికారులు

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో, మండల పరిషత్ అధికారులు, వైద్యశాఖ అధికారులు గ్రామాలలో పర్యటిస్తూ జ్వరాల బారిన గురికాకుండా ఉండేందుకై, గ్రామాలలో మండల పరిషత్ అధికారులు, వైద్య శాఖ అధికారులు, తూతూ మంత్రంగా ఇంటింటికి తిరుగుతూ సర్వే చేస్తు చేతులు దులుపుకుంటున్నారని సర్వత్ర విమర్శలు గుప్పిస్తున్నారు. వర్షాకాలంలో చిరుజల్లులు కురవడం వల్ల, నీరు కలిసితం కావడంవల్ల, లేదా పారిశుద్ధ్యం, పరిశుభ్రత గ్రామాలలో చిత్తశుద్ధితో చర్యలు చేపట్టకపోవడంతో పిల్లలు, పెద్దలు చికెన్ గునియా, జ్వరాల బారిన ఆయా గ్రామాల ప్రజలు గురవుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లడానికి జ్వర పీడితులు, చికెన్ గునియ సోకిన రోగులు జంకుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్యులు, సిబ్బంది కొరత ఉండడం వల్ల సమయపాలన పాటించకపోవడం, విధులకు సరిగా రాకపోవడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేందుకు రోగులు జంకుతున్నారు. నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి, పదేపదే ఆయా జిల్లాల కలెక్టర్లతో, ఆయా జిల్లాల ప్రభుత్వ సుపార్టెంట్లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ప్రజలు జ్వరాల బారిన గురి కాకుండా పారిశుద్ధం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా చూడాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ, గ్రామ మండల స్థాయిలో అధికారులు మాత్రం నామమాత్రంగా విధులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు గుప్పిస్తున్నారు. జ్వరాల బారిన, చికెన్ గునియా రోగాల బారిన పాడిన వారు ప్రైవేట్ ఆస్పత్రుల్లో



కిక్కిరిచ్చి ప్రైవేట్ ఆస్పత్రులు కలకలలాడుతున్నాయి. చిత్తశుద్ధి లేని అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం ప్రైవేట్ ఆస్పత్రులలో రోగులు అధిక సంఖ్యలో ఉండడం, చికిత్సలు చేయించుకోవడం రికార్డులను పరిశీలిస్తే ప్రభుత్వ అధికారులు ఏపాటివిధులు నిర్వహిస్తున్నారో ఇట్టే అర్థమవుతుందని ఆయా గ్రామాల్లోని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పూర్తిస్థాయిలో మందులు ప్రభుత్వం అందించినప్పటికీ, రోగులు ప్రభుత్వ ఆస్పత్రులను సందర్శించకపోవడం పట్ల పలు అనుమానాలకు, అధికారులు ఏ మేరకు విధులు నిర్వహిస్తున్నారో చికెన్ గున్యా, విష జ్వరాల గురైన బాధితులు లాబోదిబో మంటూ వాపోతున్నారు. ఏది ఏమైనా గ్రామాలలో అన్ని శాఖల అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ, గ్రామాలలో ప్రజలు విష జ్వరాలకు, చికెన్ గున్యా రోగాల బారిన గురికాకుండా ఉండేందుకై అవగాహన సదస్సులు నిర్వహించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహిస్తాం

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన ఏర్గట్ల గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే గణేష్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవ కార్యక్రమాలను గ్రామంలో యువకులు, ఇతర కుల సంఘాల సభ్యులు గణేష్ ఉత్సవాల సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన, గణేష్ ఉత్సవనవరాత్రుల వేడుకలను పోలీసుల ఆదేశాల మేరకు భక్తిశ్రద్ధలతో, ప్రత్యేక పూజలతో, గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా శాంతియుతంగా గణేష్ ఉత్సవ పండుగ వేడుకలను నిర్వహిస్తామని ఏర్గట్ల గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కారు పాకాల నరసయ్య, కోశాధికారి సోమ లింగారెడ్డి, ఉపాధ్యక్షులు చేపూరి సుమన్ లు నూతనంగా ఏర్గట్ల మండలానికి విచ్చేసిన ఎస్ఐ బి.రాము కు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వివరించారు. ఎర్గట్ల మండల పోలీస్ స్టేషన్ లో నూతనంగా వచ్చిన ఎస్సై బి.రాము గ్రామస్తులతో, మండలంలోని ఆయా గ్రామాల ప్రజలతో, యువజన సంఘాలతో, గణేష్ ఉత్సవ వేడుకలను నిర్వహించే నిర్వాహకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవ విగ్రహాలను నిర్వహించే నిర్వాహకులు జిల్లా సీపీ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు తోటి గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా గణేష్ ఉత్సవ వేడుకలను నిర్వహించుకోవాలని, డీజే లు



ఏర్పాటు చేయవద్దని, డీజేల ఏర్పాటు చేసుకునేవారు డివిజన్, జిల్లా స్థాయి అధికారుల అనుమతి పొంది ఏర్పాటు చేసుకోవాలని, రాత్రి 10 గంటల తర్వాత డీజే లను వినియోగించవద్దని, దీంతో తోటి ప్రజలు నిద్ర లేకుండా ఇబ్బందులు గురవుతారని ఎస్సై వివరించారు. ఈ సందర్భంగా ఏర్గట్ల గ్రామ బుద్ధి కమిటీ సభ్యులు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాము కు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. పోలీస్ ఆదేశాల మేరకు గణేష్ ఉత్సవ వేడుకలను శాంతి శాంతియుతంగా జరిగేలా పోలీసులకు సహకరిస్తామని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్సై కు తెలియజేశారు. గ్రామ కమిటీ నిర్ణయం పట్ల ఎస్ఐ ఎర్గట్ల గ్రామ అబ్రిద్ధి కమిటీ సభ్యులను ఎస్సై అభినందించారు.

# పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తా

అక్షర విజేత, మాక్లూర్ : అతను అదే పాఠశాలలో చదువుకున్నాడు. కష్టపడి చదువుకుని ఉపాధ్యుడిగా ఉద్యోగం సంపాదించాడు. ప్రస్తుతం ఇతర పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉండే ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తాను చదువు చెప్పే పాఠశాలలో విద్యార్థులతో పాటు సొంత ఊరు పాఠశాల విద్యార్థులకు ఏదో చేయాలని తపించారు. అందులో భాగంగా దుస్తుల్లోనే పిల్లల ఔన్నత్యం ఉట్టిపడుతిందాని భావించిన ఆయన టై, బెల్టులను అందించారు. గొట్టుముక్కల గ్రామంలో గురువారం క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతాప్ అనే ఉపాధ్యాయుడు స్థానిక ప్రధానోపాధ్యాయులు సచ్చిదానందంతో కలిసి విద్యార్థులకు వీటిని అందించారు. ప్రతి విద్యార్థి యూనిఫామ్ తో పాటు, టై, బెల్టు, బూట్లు ధరించి పాఠశాలకు వస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. వ్యక్తిగత వికాసానికి ఇవి ఎంతో తోడ్పాటు నందిస్తాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాజేశ్వర్, సాయిరెడ్డి, రమేష్, రెడ్డి, రాజారామ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి.. మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

గిరిజనులకు సీఐ హిమగిరి పిలుపు.

అక్షర విజేత అరకులోయ గంజాయి, మత్తు పదార్థాలు,నాటు సారా వంటి వాటికి దూరంగా ఉండాలని గిరిజనులకు అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమగిరి పిలుపునిచ్చారు.గురువారం మండలంలోని ఇరగాయి,బొందుగుడ గ్రామాలను ఆయన తన పోలీసు బృందంతో సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామస్తులందరినీ ఒక చోటకు చేర్చి గంజాయి ఇతర మత్తు పదార్థాలు వలన కలిగే అనర్థాలు, దుష్ప్రభావాలు పై అవగాహన కల్పించారు. గంజాయి మత్తు పదార్థాల వలన కుటుంబాలు వీధిన



పడతాయని,యువత భవిష్యత్తు ప్రమాదకరంగా మారుతుందని ఆయన అన్నారు. గంజాయి మత్తు పదార్థాలను విడనాడి వ్యవసాయ పనులలో నిమగ్నమై వచ్చే కాస్త పాటి సంపాదనతోనైనా ఎటువంటి భయం లేకుండా సంతోషంగా జీవించవచ్చని ఆయన గిరిజనులను చైతన్య పరిచారు. ఎటువంటి ఆన్లైన్ మోసాలకు కూడా పాల్పడవద్దని,ఆన్లైన్ మోసాలతో అనేక అనర్థాలు ఉన్నాయని ఆయన గిరిజనులను హితబోధ చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ తినే సాద్యం

బిఆర్ఎస్ అనంతగిరి మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి

అక్షరవిజేత/అనంతగిరి సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ తినే



సాద్యమని బిఆర్ఎస్ అనంతగిరి మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు. అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియల గ్రామంలో ఉన్న ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సన్మానించిన అనంతరం భూపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజలకు అందించిన ఘనత బిఆర్ఎస్ కే దక్కిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సారథ్యంలో అనంతగిరి మండలం అభివృద్ధి చెందిందని తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ అనంతగిరి మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సంతోష్, ఎంపిటిసి కృష్ణవేణి హరీష్, ఉషారాణి, హనుమంతరావు, సైదులు,రాము, బోస్,మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రాయన్ పల్లి లో పోచమ్మ తల్లి బోనాలు

గ్రామ దేవతకు మొక్కులు తీర్చుకున్న గ్రామ ప్రజలు



అక్షరవిజేత,చారకొండ:చంద్రాయన్ పల్లి లో పోచమ్మ అమ్మవారి బోనాలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అమ్మవారికి ఆడపడుచులు బోనాలతో నజర్ బోనం కోట మైసమ్మ దగ్గర ధూపణ నైవిద్యాలు సమర్పించి,గ్రామంలో వీధుల వెంబడి డప్పు వైద్యాలతో బోనాలు తిరుగుతూ పోచమ్మ అమ్మవారి దేవాలయం దగ్గరకు చేరుకొని అమ్మవారికి ధూప నవిద్యాలు సమర్పించారు.గ్రామంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల పండుగ విజయవంతం చేశారు.

# ఎస్సైను సన్మానించిన బిజెపి నాయకులు

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన బి.రాము ను ఏర్గట్ల మండల బిజెపి నాయకులు గురువారం కలిసి సన్మానించారు. ఎర్గట్ల మండల నూతన ఎస్సై బి.రాము కు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఏలేటి నారాయణరెడ్డి, మాజీ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల నాయకులు శేఖర్, తోకల వంశి, ఆనందం గంగేశ్వర్, గుండా విట్టల్, పరిక్ పండ్ల నరేష్, పలువురు బిజెపి పూల మాలలు వేసి, సాల్వాలు కప్పి అభినందనలు తెలియజేశారు.



## నాయిబ్రాహ్మణలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండల కేంద్రంలో నాయిబ్రాహ్మణ కులస్తులు తమ కులవృత్తికి అన్యాయం జరిగేలా చేశారని ముప్కాల్ మండల నాయిబ్రాహ్మణ కుల వృత్తుల మండల సంఘం అధ్యక్షులు గంగాధర్ అన్నారు. ఇటీవలే ముప్కాల్ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ ప్రక్కన జెంటిల్మెన్ హెయిర్ కటింగ్ షాపును మైనార్టీలు నడిపించుతున్న హెర్ కటింగ్ షాపును బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి, తమ కులవృత్తిని దెబ్బ తీసే విధంగా అవమానించారని అన్నారు. దీనికి నిరసనగా తమ కుల వృత్తుల దుకాణాలను బంద్ చేయడం జరిగిందన్నారు. నాయిబ్రాహ్మణ కులవృత్తుల నాయకులు చేపట్టిన బందుకు మెండోరా, బాల్కొండ మండలాల నాయిబ్రాహ్మణ సంఘ కుల వృత్తుల వారు మద్దతు తెలపడం జరిగిందన్నారు. తమ కుల వృత్తిపై అన్యాయం చేయకుండా న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు రామ్ కిషన్, రాకేష్, చిన్నయ్య, వివిధ మండలాల నాయిబ్రాహ్మణ సంఘ నాయకులు, కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైకు అన్ని విధాలుగా సహకరిస్తాం

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన భూపల్లి విక్రం కు అన్ని విధాలుగా తమ వంతు సహకారాలు అందిస్తామని, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, ఉపాధ్యక్షులు నూతుల రాజేందర్, కడపటి రాజేశ్వర్, క్యాషియర్ జక్కం పృథ్వీరాజ్ పలువురు గ్రామ కమిటీ సభ్యులు తెలియజేశారు. గురువారం మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు నూతన ఎస్సై విక్రమ్ కు కలిసి పూలమాలలు, శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు.



### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

# అసత్య ప్రచారాలు మానుకోవాలి.

**ఉత్తం పద్మావతి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు.**

**మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి ల పై మాజీ ఎమ్మెల్యే బొల్లం చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.**

**మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు.**

**అక్షరవిజేత కోదాడ.** కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గం అని రంగాల్లో అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గాలుగా నిలుపుకున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,ఎమ్మెల్యే పద్మావతి లపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలో ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు, ప్రభుత్వ దౌఖానాలో 24 గంటలు వైద్య సేవలతో పాటు అన్ని రకాల మందుల తోపాటు డాక్టర్లు నియమించి ప్రజలకు మంచి వైద్యం అందిస్తున్న ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మట్టి ,ఇసుక రవాణాలో జరిగిన అక్రమాలు గుర్తు చేసుకోవాలన్నారు . ప్రభుత్వ సహకారంతో లిఫ్టులు రిపేరు చేయించి చివరి ఆయకట్టు భూములకు నీరు అందించిన ఘనత



మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిది కాదా అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ప్రజా ప్రతినిధులు కవితను విమర్శించలేదని సాక్షాధారాలను బట్టికోర్టులుతీర్పుతెలుపుతాయన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ ,సీఎం రిలీఫ్ ఫండ్ అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు చందు నాగేశ్వరరావు ,రావెళ్ల కృష్ణారావు, కౌన్సిలర్ ఎండి ఫాతిమా కాజా ,నెమ్మాది దేవమని ,పారా వెంకటేశ్వర్లు ,మైలారపు శెట్టి భాస్కర్, కందరబోయిన పెదవేలాద్రి, పసుపులేటి నరసింహారావు, సుంకర నాగయ్య, లైటింగ్ ప్రసాద్, ముస్తఫా ,చింతపండు నరసింహారావు ,చందు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో షీ టీమ్స్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే , ఎస్పీ.

**మహిళలపై అగాయత్యాలకు పాల్పడితే కటినంగా శిక్షించాలి**

**ఈవ్ టీజింగ్ ను అరికట్టడానికి షీటీమ్స్ బాగా పని చేయాల**

**ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి**

**మహిళలకు పూర్తి రక్షణ కల్పించడం లక్ష్యం**

**ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**అక్షరవిజేత కోదాడ.** కోదాడ పట్టణంలో కోదాడ సన్ డివిజన్ స్థాయి పోలీస్ షీ టీమ్స్ కార్యాలయాన్ని కోదాడ శాసనసభ్యులు శ్రీమతి పద్మావతి రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోదాడ పట్టణంలో మహిళల కు భద్రత కల్పించడం లో భాగంగా షీ టీమ్స్ కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా మంచి పరిణామం అని పోలీసు శాఖకు అభినందనలు తెలుపుతున్నాను అని అన్నారు. మహిళలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్ ను సమర్థవంతంగా అణచివేయాలని, మహిళలు స్వేచ్ఛగా తిరిగే వాతావరణం కల్పించాలని పోలీసులను కోరారు. ఇంట్లో, పని చేసే చోట, కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో ఏదోరకంగా ఆడవారికి అవమానం జరుగుతూనే ఉన్నది, దాడులు జరుగుతూనే ఉన్నవి అని, అలాంటి సంస్కృతి మారాలని ఒక మహిళగా అవేదన వ్యక్తం చేశారు. మహిళను గౌరవించాలి, ఆమెకు తగిన ప్రాధాన్యం ఉండాలని అన్నారు. మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి, కోదాడ పట్టణంలో, నియోజకవర్గంలో ఈవ్ టీజింగ్ లేకుండా చేయడంలో షీటీమ్స్ బాగా పని చేయాలని కోరారు. ఫిర్యాదులపై త్వరగా స్పందించి బాధిత మహిళలకు బరోసా కల్పించాలని కోరారు. కళాశాలలు, కాలనీలు, అపార్ట్మెంట్స్, గ్రామాల్లో మహిళా భద్రత, షీటీమ్స్ కార్యకలాపాలను విస్తృతంగా అవగాహన కల్పించాలని స్థానిక పోలీసులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ మాట్లాడుతూ జిల్లాలో సూర్యాపేట




కేంద్రంగా షీటీమ్స్ పని చేస్తున్నాయని, మెరుగైన భద్రత కల్పించడం ఈవ్ టీజింగ్ అరికట్టడానికి కోదాడ సబ్ డివిజన్ లో కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాము, పూర్తి స్థాయి రక్షణ కల్పించడం పోలీసు లక్ష్యం అన్నారు. షీటీమ్స్ సిబ్బంది కళాశాలలు, కాలనీల్లో మహిళా భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు, ఈవ్ టీజింగ్ జరిగే ప్రాంతాలు గుర్తించి సాధారణ పౌరుల్లాగా కలిసిపోయి ఈవ్ టీజింగ్ చేసే ఆకతాయిలు గుర్తించి కేసులు నమోదు చేస్తామని అన్నారు. మహిళా దాడులకు సంభందించిన మహిళలు ధైర్యంగ పిర్యాదు చేయాలి అని కోరారు. అవసరాన్ని బట్టి పిర్యాదు యొక్క వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు. పిర్యాదు చేయడానికి 8712686056 కు ఫోన్ చేయవచ్చు అలాగే డయల్ 100 కు ఫోన్ చేసి పిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, మునిస్పల్ చైర్పర్సన్, కోదాడ %ఋూ% శ్రీధర్ రెడ్డి, %జ×% లు రజిత రెడ్డి, రాము, చరమంద రాజు, రామకృష్ణా రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, %ూ×% లు, షీ టీమ్స్ సిబ్బంది, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## టూరిజం, స్కిల్ డెవలప్మెంట్ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం

**నియోజవర్గాన్ని పర్యాటకముగా**

**అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు...**

**టిడిపి పాలిటి బ్యూరో సభ్యుడు రామకృష్ణుడు.**

**అక్షర విజేత కోటనందూరు.**టూరిజం స్కిల్ డెవలప్మెంట్ అధికారులతో ఉన్న స్థాయి సమీక్ష సమావేశం గురువారం టిడిపి పాలిటి బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో జరిగినది.అటు పంపా...ఇటు తాండవా... మధ్యలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడే శ్రీ తలుపులమ్మ లోవ దేవస్థానం.పంపా సరోవరం సోయగం.. కిన్నెరసాని సొగసులకు తీసిపోని తాండవ పరివాహకంఅబ్బో...ఎన్నెన్నో నిక్షిప్తమైన ప్రకృతి అందచందాలకు ఆధునిక సొగసులు అద్దితే ఇప్పుడున్న పర్యాటక కేంద్రాల సరసన చేరి తునిపై కూడ సందర్శకులు లుక్ వేయడం ఖాయమనిపించే తరహాలో యనమల ప్రణాళికల్లో ఇమిడి ఉన్నాయి.చూడ చక్కనిపర్యాటక కేంద్రాలుగా రానున్న రోజుల్లో విరాజిల్లేలా పథక రచన చేస్తున్నారూ యనమల రామకృష్ణుడు.ఆయనలో రెండు ఆలోచనలు కనిపిస్తున్నాయి.టూరిజంగా అభివృద్ధి సాధిస్తే సంపద సృష్టి,తద్వారా ఈప్రాంత ప్రజలు జీవన ప్రమాణాలు మెరుగుకు



ఊపిరి పోసినట్టవుతుంది.అందుకే ఈప్రాంత అడుగులు టూరిజం వైపు పడేలా యనమల పెట్టు వదలని విక్రమార్కుడిలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.ఈనేపథ్యంలో యనమల రామకృష్ణుడు టూరిజం,స్కిల్ డెవలప్మెంట్ అధికార్లతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.మరో ప్రాధాన్యత అంశం ఏంటంటే ప్రతి నిరుపేద అడుగులు ఆర్థిక పురోభివృద్ధి దిశగాపడాలి, తద్వారా పేదిరికతగ్గించి అసమానతలు తుడిచి పెట్టే సంకల్పంలో ఉన్న యనమల స్కిల్ డెవలప్మెంట్ అధికార్లకు దిశానిర్దేశం చేశారు.విద్యావంతులకే కాకుండా చేతి వృత్తుల వారు వృత్తి నైపుణ్యం పెంపొందించేలా శిక్షణ ఇవ్వాలని ఆదేశించిన ఆయన ..దీని వల్ల కుల వృత్తుల వారి జీవన ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు.ఇక టూరిజం విషయానికి వస్తే పంపా సరోవరం సత్యదేవుని భక్తులకు మరింత ఆహ్లాదాన్ని కలిగించే రీతిలో అభివృద్ధి పర్చాలని టూరిజం శాఖను ఆదేశించారు.మరో పుణ్యక్షేత్రం శ్రీ తలుపులమ్మ లోవ దిగువన పార్కులు ఏర్పాటు చేసి లోవ భక్తులు సేదతీరేలా అభివృద్ధి పర్చే ప్రణాళికలు అమలు చేయాలని ఆదేశించారు.లోవ పరిసరాలు సోయగంగా అందరిని ఆహ్లాదపరిచే రేంజ్ లోపథకాలు ఉండాలన్నారు.ఇక తాండవ పరిసరాలు కిన్నెరసాని సొగసులకు తలదన్నే ప్రణాళికలు సిద్ధం చేశారు.నదీ పరిహాక ప్రాంతానికి ఆధునికతను జోడించి ప్రకృతి సోయగం ఉట్టిపడేలా అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసిన యనమల కట్రాళ్ళ కొండసుందరీకీకరణ వంటి అంశాలపై టూరిజం అధికార్లతో సమీక్షించారు.అదేవిధంగా దానవాయిపేట, పెరుమాళ్ పురం బీచ్ రోడ్డుకు పర్యాటక సొగసులు జోడించనున్నారు.ఈసమావేశంలో టూరిజం రీజనల్ డైరెక్టర్ వి.స్వామినాయుడు, జిల్లా టూరిజం ఆఫీసర్ పసుపులేటి పోసయ్య, అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ వి.త్రిమూర్తులు పాల్గొన్నారు

# పేదలకు ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి.

## పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య




అక్షర విజేత గజ్వేల్:సీఎం సహా నిధి పేదలకు పేదలకు వరం అని పిఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య అన్నారు. మండల పరిధిలోని తిగుల్ గ్రామానికి చెందిన బొర్రోళ్ల సంతోష్ కుమారుడు హైదరాబాద్ లోని ఓ ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స పొందారు మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ శాసన సభ్యులు కేసీఆర్ మాజీ రాష్ట్ర ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సహకారంతో దరఖాస్తు చేసుకున్నారు.వారికి ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి మంజూరు చేసిన రూ39000/- వేల చెక్కును పిఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి మాజి ఎంపీటీసీ గర్నేపల్లి కోటయ్య తో లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది పేద ప్రజలకు ఉపయోగపడిందని అన్నారు. ఈ ప్రభుత్వంలో పేద ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దగ్గు సత్తయ్య ఐలయ్య అయ్యాలం మల్లేశం పాల్గొన్నారు.

# దుస్తులు పంపిణీ చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల



కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గల విద్యార్థినిలకు క్రీడా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి విద్యార్థినులకు క్రీడా దుస్తులను అందజేశారు. బాలికల ఉన్నత పాఠశాలలో పిటి శ్యామ్ విద్యార్థినులకు క్రీడా దుస్తులు అందించాలని తమ దృష్టికి తీసుకురావడంతో, విద్యార్థినిలకు క్రీడ దుస్తులను అందించడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి తెలిపారు. విద్యార్థినిలకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం పట్ల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, పిటి క్రీడా దుస్తులు పంపిణీ చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆర్థిక సహాయం అందజేత

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నగరంలోని బర్కత్ పురా కాలనీకి చెందిన జీనత్ బేగం ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురై పూర్తిగా కాలిపోయింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న తహాఫుజె ఖత్ మె నుబువ్వత్ ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్, నిజామాబాద్ తరపున బాధితురాలికి 10వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. తహాఫుజె ఖత్ మె నుబువ్వత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్, నిజామాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ముఫ్తీ సయీద్ అక్బన్, ఉపాధ్యక్షులు మౌలానా ఇమాదుద్దీన్, కోశాధికారి హాఫిజ్ ముబీజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# విప్లవ,తెలంగాణ ఉద్యమ గడ్డ మీద కుల వివక్ష తగదు

## దళితులతో ఆలయ ప్రవేశం,సహపంక్తి బోజనం చేయించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

అక్షర విజేత గజ్వేల్:విప్లవ తెలంగాణ ఉద్యమం జరిగిన తెలంగాణ లో నేటికి కుల వివక్ష అంటరానితనం పాటించడం విచారకరమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య విచారం వ్యక్తం చేశారు. దళితులను తోటి మనుషులుగా సమానం గా చూడాలని కుల వివక్ష పాటిస్తె తగిన చర్యలు తప్పవని సున్నీతంగా హెచ్చరించారు. మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో దుర్గమ్మ పండుగలో దళితుల బొనాలను అడ్డుకొని అంటరానితనం పాటించిన గ్రామాన్ని గురువారం నాడు రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులు జిల్లా శంకర్,కె.లక్ష్మీ నారయణ,రామ్ బాబు నాయక్ బ్రందం పర్యటించి. దళితవాడలోని ఎల్లమ్మ,మాతమ్మ గుడి వద్ద గజ్వేల్ ఆర్డిఓ బన్సిలాల్ అధ్యక్షతన జరిగిన పౌర హక్కుల దినోత్సవం లో పాల్గొని దళితుల అవేదనను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా దుర్గమ్మ అలయంలో దళితులతో ప్రవేశం చెయించి కొబ్బరికాయలు కొట్టి పూజాలు నిర్వహించేలా చేశారు. మాతమ్మ ఆలయం వద్ద సహపంక్తి బోజనం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో జనశక్తి,మవొయిస్టు పార్టీల నాయకత్వంలో జరిగిన విప్లవ ఉద్యమం వల్ల దళితులలో చైతన్యం పెరిగి ఆత్మగౌరవాన్ని పెంపొదించుకున్నా రని అన్నారు. ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రశ్నించెతత్వాన్ని అందించారన్నారు.అంబేద్కర్ స్ఫూర్తితో అధిపత్యాన్ని ప్రశ్నించి సమానంగా జివించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో వ్యవసాయం తదితర పనులను కలిసి మెలసి చెసుకున్నట్లే కుల బేధాలను మరిచి మనుషులుగా కలిసి,మెలసి జీవించాలని అన్నారు. కుల వివక్ష పాటిస్తె చర్యలు తప్పవని కఠినంగా వ్యవహరించాలని ఎసిపి ని ఆదేశించారు. బతుకమ్మ ఇతర పండుగలలో దళితుల పట్ల వివక్ష పాటిస్తే తన దృషికి తీసుక రావాలని తగిన చర్యలు తీసుకుంటామని శివార్ వెంకటాపూర్ గ్రామ దళితులకు హమి ఇచ్చారు.గ్రామంలో ప్రభుత్వ భూములను సర్వే చేసి భూమి లెని



దళితులకు భూ పంపిణి చేయాలని ఆర్డిఓ ను ఆదెశించారు. ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి కుల వివక్ష నిర్మూళనకు చర్యలు చెపట్టి ప్రజలలో అవగహన కల్పించాలని రెవెన్యూ, పొలీసు అధికారులను అదెశించారు. దుర్గమ్మ పండుగలో బొనాలు తీయకుండా అడ్డుకున్నారని, బతుకమ్మ సైతం కలసి అడనివ్వరని దళిత యవకులు జివన్, నవిన్ తదితరులు చైర్మన్ కు తమ బాధను విన్నవించారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ దుర్గమ్మ పండుగలో దళితుల పట్ల వివక్ష పాటించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. గ్రామంలో ని భూమిలేని పది కుటుంబాలకు భూ పంపిణీ చేయాలని గ్రామ మహిళలు అయిన ,యాదమ్మ,లలిత తదితరులకు పెన్షన్ రావడం లేదని, గ్రామంలో 30 లక్షలతో భూమి పూజ చెసిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ప్రారంభించాలని,దళిత వాడలొ విధి దీపాలు, డ్రైనేజి లెదని కనీస సదుపాయాల ను కల్పించాలని కొరారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో నిర్లక్ష్యం వహించరదని ఉన్నత అధికారులకు విన్నవించారు. తమ వల్ల తప్పిదం జరిగినదని ఇక పై కలిసి మెలసి వుంటామని గ్రామ బీసీ ప్రజలు ఉన్నత అధికారులతో అన్నారు. అనంతరం చైర్మన్ ను దళితులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎసిపి పురుషోత్తం,సిఐ మహేందర్ రెడ్డి,ఎస్.ఐ దామొదర్, తహసీల్దారు అరిఫా డిబిఎఫ్ నేతలు దాసరి ఎగొండ స్వామి,బ్యాగరి వేణు,కెవిపిఎస్ నాయకులు కృష్ణ మూర్తి మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్,మాజీ ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ,మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన సదస్సు

అక్షర విజేత అరకులోయ అరకులోయ స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల కంఠబంసుగుడ లో గురువారం బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు జరిగింది.రాష్ట్రీయ కిషోర్ స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా ఆర్.కె.ఎస్.కోఆర్డినేటర్ నన్ని నిర్మల ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సిహెచ్. కమల కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కమల కుమారి బాల్యవివాహాల అనర్థాలపై పాఠశాల విద్యార్థినిలకు సంపూర్ణ అవగాహన కల్పించారు. బాల్యవివాహాలతో తల్లిదండ్రులకు త్వరగా భారం తగ్గుతుందేమో కానీ విద్యకు దూరమై భవిష్యత్తును నాశనం చేసుకుంటారని ఆమె అన్నారు. అంతేకాకుండా బాల్య వివాహాల వలన శారీరక,మానసిక సమస్యలు తలెత్తుతాయని ఆమె తెలిపారు. అలాగే త్వరగా గర్భం దాల్చి పిల్లలను కనడం వల్ల పిల్లల ఆరోగ్యం పై కూడా తీవ్ర ప్రభావం చూపుతోందని ఆమె అన్నారు. విద్యను మధ్యలో ఆపివేయడం వలన ఉద్యోగం రాక వ్యాపారం చేసుకోలేక ఇతరత్రా సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుందని ఆమె హితబోధ చేశారు.బాల్య వివాహాల వలన గతంలో జరిగిన అనర్థాలపై ఆమె సమగ్రంగా విద్యార్థినిలకు



వివరించి చైతన్య పరిచారు.బాల్య వివాహం అధికారిక వివాహం కాదని చట్టపరంగా నేరమని బాలికలకు 18 ఏళ్లు,బాలురకు 21 సంవత్సరం నిండితేనే తల్లిదండ్రులు వివాహాలు జరిపించాలని భాల్య వివాహాలను ప్రోత్సహించిన నేరమే అవుతుందని ఆమె తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థినులు చదువు పైనే శ్రద్ధ కనబరుస్తూ మంచి ఉద్యోగం వచ్చిన తర్వాత వయసు సరిపడిన తదుపరి వివాహం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ డబ్ల్యుఓ మాధవి,గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్.వి.రత్నం,పాఠశాల ఏఎన్ఎం ఆశ,విద్యార్థినులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దృఢత్వానికి మానసిక వికాసానికి తోడ్పడతాయి

## బాలుర పాఠశాలలో క్రీడా దినోత్సవం వేడుకలు

అక్షర విజేత,చొప్పదండి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) చొప్పదండలో గురువారం రోజున క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యులరాజరెడ్డిమాట్లాడుతూ హాక క్రీడాకారుడు ధ్యాన్చంద్ గొప్పతనం గురించి వివరించారు. విద్యార్థులంతా క్రీడల్లో రాణించాలని తెల్పారు. క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక వికాసానికి ఉపకర్తిస్తాయని తెల్పారు-కార్యక్రమంలో పారమిత గ్రూప్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయుల ఇనుగంటి ప్రసూన ప్రసాదరావు విద్యార్థులకు స్పోర్ట్స్ షర్ట్స్ బహూకరించారు. ఈ సందర్భంగా



పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా- ధ్యాయ సిబ్బంది ప్రసూన ప్రసాదరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.పాఠశాలు వ్యాయామ ఉపాధ్యాయుల కృష్ణ నేషనల్ ప్లేయర్ (వేటీబాల్ ) శ్రీహరికి 2500రూ నగదు బహుమానం అందించారు ఈ సందర్భంగా జాతయు స్థాయిలో హాకీ క్రీడాకారులను తయా రు చేసిన ఆర్మకొండ వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ కు పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలోం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# చెడు వ్యసనాలు వద్దు బంగారు భవిష్యత్తు ముద్దు

## అరకులోయ సిఐ ఎల్ . హిమగిరి.



**అక్షర విజేత అరకులోయ**

చెడు వ్యసనాలకు బానిస కావడం వలన బంగారు భవిష్యత్తు దూరం అవుతుందని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి అన్నారు. స్థానిక నివాసానుబంధ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఆర్ఐటిఐ)లో గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగాపరివర్తన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ హిమగిరి చెడు వ్యసనాలు భవిష్యత్తును బంగారమయంగా చేసుకోవలసిన అంశాలపై విద్యార్థులను చైతన్య పరిచారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని బంగారు భవిష్యత్తును లక్ష్యంగా పెట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.గంజాయి,మాదక ద్రవ్యాలకు అలవాటు పడటం వల్ల భవిష్యత్తు నాశనం అవ్వడమే కాకుండా అనారోగ్యాలకు గురై వందేళ్ల జీవితాన్ని కొన్నాళ్ళకే పరిమితం చేసుకోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో ఆశయాలతో లక్ష్యాలతో కళాశాలలకు పంపిస్తున్నారని వారి ఆశలు ఆశయాలు నీరు గారి పోకుండా ఉండాలంటే విద్యార్థులంతా విద్య పైనే దృష్టి సారిస్తూ ఉన్నత లక్ష్యంపై గురి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.తాము ఎన్ని అవగాహన చైతన్య పరివర్తన కార్యక్రమములు నిర్వహించిన విద్యార్థులు మాత్రం తమ భవిష్యత్తును మనసులో పెట్టుకొని నిరంతర సాధన చేస్తూ కృషితో ముందుకు సాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కృషితో నాస్తి దుర్భిక్షం అనే నానుడిని మనసులో పెట్టుకొని కృషి ఉంటే మనుషులు రుషులవుతారు మహాపురుషులు అవుతారు అనేకవిసూక్తిని ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో పరుగులు తీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యార్థులే కాకుండా ఎవరైనా లక్ష్యసాధనను ఎంచుకొని ముందుకు వెళితే అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేయగలరని ఆయన హితబోధ చేశారు. విద్యార్థులు ఎవరు ర్యాగింగ్ కు,బైక్, రేసింగ్ ల వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని అలా ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు.చట్టం ఎవరికి చుట్టం కాదని చట్టం తన పని తాను చేసుకోపోతుందని దీన్ని గ్రహించి విద్యార్థులంతా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే విద్యార్థులు ఎవరు తెలిసి కానీ, తెలియక కానీ ఆన్లైన్ మోసాలకు పాల్పడవద్దని అది కూడా తీవ్ర నేరమని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అరకులోయ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.సంతోష్,ఆర్ఐటిఐ ఇన్స్ట్రక్టర్లు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాష.. జాతీయ క్రీడల దినోత్సవాలు.




**అక్షర విజేత అరకులోయ.** అరకులోయప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం తెలుగు భాష, జాతీయ క్రీడల దినోత్సవలు ఘనంగా జరిగాయి.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు తెలుగు విభాగం,క్రీడల విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాష, జాతీయ క్రీడల దినోత్సవాలు నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.పుష్ప రాజ్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో ముందుగా తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి,క్రీడల మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ చిత్రపటాలకు కళాశాల అధ్యాపకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ పుష్పరాజ్ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని నాలుమూలలకు వ్యాపింపజేసిన గిడుగు రామ్మూర్తి ఆదర్శప్రాయులని ఆయన జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం గొప్పగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.గిడుగు రామ్మూర్తి తెలుగు భాషను సుందరంగా అనర్గళంగా మాట్లాడడానికి కృషి చేస్తే దాన్ని అభివృద్ధి చేయడానికి మరి ఎంతోమంది ముందుకు సాగారని వారందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేయడం ఆనందంగా ఉందన్నారు.అలాగే క్రీడల కోసం క్రీడల అభివృద్ధి కోసం,వ్యాప్తి కోసం మేజర్ ధ్యాన్చంద్ కూడా ఎంతగానో కృషి జరిపేరని ఆయన జయంతి రోజున జాతీయ క్రీడల దినోత్సవం జరుపుకోవాలని సంతోషంగా ఉందన్నారు.క్రీడల ఇంచార్జ్ పి.నాగబాబు మాట్లాడుతూ ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ గా పిలవబడే తెలుగు భాష గొప్పతనం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు.తెలుగు అధ్యాపకులు ఎస్.సోంబాబు, కళాశాల పిడి ఎస్.అప్పారావు,ఐక్యు ఏసి కోఆర్డినేటర్ పి.కొండబాబు,ఎన్ఎస్ఎస్ పిఓలు వై విజయలక్ష్మి,తెలుగు భాష గొప్పతనం కోసం తెలుగు భాష ప్రాముఖ్యత కోసం సమగ్రంగా మాట్లాడారు అలాగే క్రీడల ప్రాముఖ్యతను డిగ్రీ కళాశాలలో విద్యార్థులు సాధించిన క్రీడ ప్రగతిని ఈ సందర్భంగా వారంతా గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ అనితకుమారి,అధ్యాపకులు డాక్టర్ ఎం కృష్ణమోహన్, ఎల్.ఎం.ఎస్.గణేష్, పి.సుందరి రాణి, ఎస్.రాజు, బి. లచ్చన్న, వి. కామేష్,అంబిక,విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**వార్షిక తనిఖీ లో భాగంగా మల్యాల పోలీస్ స్టేషన్ గురువారం జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ తనిఖీ చేశారు,పెండింగ్ లో ఉన్న కేసులు మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేశారు.పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు బాగుందని,ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని సూచించారు.ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు.ప్రజా సమస్యల




పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు.
పోలీస్ స్టేషన్ ఆవరణలో 5%ం% అమలు చేసిన తీరును,విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు.రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటాను తనిఖీ చేశారు.రిసెప్షన్ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పైతప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%వా% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా సిస్టం,ఫైల్స్,క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్,రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చందర్, డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మల్యాల సి.ఐ రవి,ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శివార్ వెంకటపూర్ ను సందర్శించిన హైందవ సోదరులు

**అక్షర విజేత గజ్వేల్ :**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామం లో ఇటీవల జరిగిన బోనాల పండుగ



సందర్భంగా గ్రామంలోని ఎస్సీ వర్గానికి మరియు ఇతర కులం వారికి జరిగిన తగాదా ను వివరంగా తెలుసుకొని పరిష్కార మార్గం కొరకు గజ్వేల్ ప్రాంతం హైందవ సోదరులు గురువారం శివార్ వెంకటాపూర్ సందర్శించారు. ఈ సందర్భంగా హైందవ సోదరులు మాట్లాడుతూ గ్రామ పెద్దలతో మాట్లాడే ప్రయత్నం చెయ్యగా వారు అప్పటికే ఒక ఒప్పందానికి వచ్చారని తెలుసుకొని గ్రామస్థులతో ఆ గ్రామ కుల పెద్దలు మరియు ఎస్సీ వర్గానికి చెందిన పెద్దల సమక్షంలో భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరగడం వల్ల హిందూ సమాజానికి ఇబ్బందిగా మారుతుందని వారికి తెలియజేసి ఒక మంచి వాతావరణం లో మనమంతా హైందవ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా ఈ గ్రామం నుండే పునాదిరాయి పడాలని వాళ్ళందరికీ వివరించి తగాధకు కారణమైనటువంటి ఎల్లమ్మ మరియు దుర్గమ్మ దేవాలయాలకు వెళ్లి దర్శనం చేసుకోవడం జరిగిందిఅని అన్నారు.గ్రామం లో జరిగిన సంఘటనను తెలుసుకొని తమ గ్రామానికి హైందవ సోదరులు విచ్చేసినందుకు గ్రామస్తులు అందరూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళ్యాణ్ కార్ నర్సింగరావు, బాల కుమార్,తుమ్మల తిరుపతి,నాయిని సందీప్,పాత రాజు,బొమ్మ రమణ,నాయిని శ్రీనివాస్, కాశమైన సందీప్ కుమార్,నర్సింహ ముదిరాజ్, మైస విజయ్,మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి నుండి నిర్మల్ కు బస్సు సౌకర్యం



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండలంలోని శెట్ పల్లి గ్రామానికి చెందిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గురజాల నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమకు, మెట్ పల్లి డిపో మేనేజర్ టి.దేవరాజుకు మెట్ పల్లి నుండి నిర్మల్ కు బస్సు సౌకర్యం ఆయా గ్రామాల ప్రయాణికుల సౌకర్యం బస్సు సౌకర్యం కల్పించాలని వినపత్రం అందజేశారు. స్పందించిన ఆయన ఆయా డిపో మేనేజర్లకు మెట్ పల్లి నుండి నిర్మల్ కు బస్సు సౌకర్యం కల్పించడంపట్ల మెట్ పల్లి, నిర్మల్, డిపో మేనేజర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దీంతో మోర్తాడ్, మెట్ పల్లి నుండి నిర్మల్ వరకు వయా దొన్కల్, ధర్మోర, శెట్ పల్లి, సావేల్, మెండోర, గ్రామాల మీదుగా బస్సును నడిపించమని ప్రయాణికుల సౌకర్యార్థం స్పందించిన మెట్ పల్లి డిపో మేనేజర్ టి.దేవరాజ్ గురువారం మెట్ పల్లి నుంచి నిర్మల్ వరకు బస్సు ప్రయాణించే మార్గమును పరిశీలించారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ మెట్ పల్లి నుంచి నిర్మల్ వరకు 29 స్టేజీలు 70 కిలోమీటర్లు, 3 జిల్లాల మీదుగా బస్సు ప్రయాణిస్తుందని పేర్కొన్నారు. నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శెట్టి పల్లి గురజాల నర్సారెడ్డి పాల్గొన్నారు.

# ఏసీబి వలలో కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్

**మేడ్చల్ జిల్లా:**మేడ్చల్ జిల్లా కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి. శ్రీనివాస రాజు ఏసీబీకి పట్టుబడ్డారు. కలెక్టరేట్ లో లంచం తీసుకుంతుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసిబి. డిఎస్పి శ్రీధర్ ఆద్వర్యంలో రైడ్స్ నిర్వహించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యం

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో గురువారం స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అర్హులైన 195 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను



అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల ఆసుపత్రిలో చికిత్సపొందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను,ప్రభుత్వం నుంచి ఆర్థిక చేయూతగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి,నాయకులు దారం ఆదిరెడ్డి,బత్తిని శ్రీనివాస్,మ్యాక లక్ష్మణ్,సతీష్ రెడ్డి, వినయ్, లక్ష్మణచారి,వంశీ,ప్రవీణ్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## రైతుల బైఠాయింపు? నిలిచిన వాహనాలు

**నల్గోండ**నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం కుక్కడం వద్ద హైవేపై రైతులు బైఠాయించారు. వరద కాలువ పనులు పూర్తిచేసి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. రైతుల రాస్తారోకోతో హైవేపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి.

## ఎలాంటీ అభ్యంతరం లేదు

హైదరాబాద్ నోటీసులపై సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి స్పందించారు. 2015లో అమర్సొసైటీలో నివాసాన్ని కొనుగోలు చేశా. కొనుగోలు సమయంలో ఎఫ్టీఎల్లో ఉందనే సమాచారం లేదు.ఎఫ్టీఎల్ లో ఉంటే ఎలాంటి చర్యలు తీసుకున్నా అభ్యంతరం లేదని అన్నారు.

# ఉన్నత అధికారుల నిర్లక్ష్యం...





**అరకులోయ అటవీశాఖకు శాపం.**

**అరణ్య రోదనగా మిగిలిన అటవీ అభివృద్ధి.**

**పట్టించుకునే నాధుడే లేడా.**

**అక్షర విజేత అరకులోయ.**ఉన్నత అధికారుల నిర్లక్ష్యం అరకులోయ అటవీ శాఖ అభివృద్ధికి శాపంగా మారింది.రెండు దశాబ్దాల క్రితం ఓ వెలుగు వెలిగిన అటవీశాఖ కాలక్రమేన మసగబారుతూ వచ్చింది.గతంలో అటవీ శాఖ అంటే వన సంరక్షణ సమితులు మొక్కల పెంపకం అడవుల అభివృద్ధి ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేవారు.అయితే కొద్ది ఏళ్ల క్రితం నుండి అటవీశాఖ అభివృద్ధి అడుగంటి పోయింది.ఈ నేపథ్యంలోనే అరకులోయ రేంజ్ అధికారిగా వచ్చిన పి. శ్రీనివాసరావు అరకులోయ అటవీశాఖ దుస్థితిని చూసి చలించిపోయారు.గతంలో సెక్షన్ ఫారెస్టర్ గా ఉన్న రోజులలో క్షణం తీరిక లేకుండా ఆయనతోపాటు సిబ్బంది ఇతర అధికారులు పనిచేసేవారు.రేంజ్ అధికారిగా బాధ్యతలు తీసుకొని అటవీ శాఖ పరిస్థితిని చూసి అరకు అటవీశాఖకు పూర్వైభవం తీసుకురావాలన్న సంకల్పాన్ని కల్పించుకున్నారు.అంతేకాకుండా పట్టుదలతో అటవీశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడి అన్ని వనరులు ఉన్నా అభివృద్ధి లేదని తెలియజేసి అరకులోయలో అటవీ శాఖ ప్రతి ఒక్కరికి గుర్తుండిపోయేలా కార్యములు చేయాలని ప్రణాళికలు రూపొందించి అధికారులకు అందజేశారు.దీంతో అధికారులు అరకులోయలో అటవీ శాఖకు ఉన్న స్థలాలలో పర్యాటకులకు కనువిందు చేసే విధంగా సందర్ సందర్శనీయ ప్రాంతాలుగా తీర్చిదిద్దారు.అరకలోయ అటవీ శాఖ కార్యాలయం,అంజోడా ప్లీనరీ అత్యంత సుందరీ కారణంగా మారాయి.ఈ అభివృద్ధి చూసి స్థానికులు,పర్యాటకులు కూడా మురిసిపోయారు.అయితే ఈ ఆనందం ఎంతో కాలం నిలవలేదు. అరకులోయ అటవీశాఖ అభివృద్ధికి ఆలోచన చేసిన రేంజ్ అధికారి శ్రీనివాసరావు సెలవులలో ఉండంతో అరకులోయ అటవీశాఖ అభివృద్ధికి అడ్డంకులు ప్రారంభమయ్యాయి.స్థానిక సిబ్బంది పట్టించుకోక,ఇంచార్జ్ రేంజ్ అధికారి స్థానికంగా ఉండక, జిల్లా రాష్ట్ర ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక అరకులోయ అటవీశాఖ అభివృద్ధి పూర్తిగా కుంటిపడిపోయింది.ఇక్కడ పని చేస్తున్న అటవీ శాఖ సిబ్బంది తామే డిఎఫ్ఓల, సిసిఎఫ్ ల అనుకొని అటవీ అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం అరకులోయ అటవీ శాఖకు శాపంగా మారిందని ఈ ప్రాంత గిరిజనులు,ప్రజలు చెప్పుకుంటున్నారు.ప్రస్తుతం అరకులోయ అటవీశాఖ కార్యాలయం అత్యంత అధ్వానంగా మారిందని చెప్పక తప్పదు.తమకు నెలనెల జీతాలు వస్తున్నాయి లే తామెందుకు పట్టించుకోవాలి అనే నిర్లక్ష్య ధోరణి ఉండడం వల్లనే నేడు అరకులోయ అటవీశాఖ పురోభివృద్ధికి ఆటంకంగా మారిందని అరకులోయ రేంజ్ పరిధిలోని గిరిజనులు విచారం వ్యక్తం చేస్తున్నారు.గత కొద్ది నెలల క్రితం అరకులోయ అటవీ శాఖ కార్యాలయంను,అంజోడా పీనరీని సందర్శించి ఆహా ఓహో అన్న పర్యాటకులు ఇప్పుడు అరకులోయ అటవీశాఖ కార్యాలయాన్ని,అంజోడ పీనరీని సందర్శించి ఆశ్చర్యపోతున్నారు. అప్పుడికి ఇప్పుడికి ఈ విధమైన తేడా రావడానికి అధికారుల పాలకుల తీవ్ర నిర్లక్ష్య కి అద్దం పడుతుందని పర్యాటకులు అంటున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర అటవీ శాఖ మంత్రి స్పందించి అరకులోయ అటవీశాఖ అధ్వాన దుస్థితిపై దృష్టి సారించి పూర్వ వైభవానికి తదుపరి చర్యలు తీసుకోవాలని స్థానికులు, పర్యాటకులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారులు కూడా అరకులోయలో పర్యటించి పరిస్థితులు సమీక్షించి అటవీ అభివృద్ధి నిలిచిపోవడానికి కారణాలు పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని అరకులోయ రేంజ్ పరిధిలోని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.అలాగే అరకులోయ అటవీశాఖ అభివృద్ధిలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్న అటవీ సిబ్బందిపై కూడా విచారణ జరిపించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అల్లూరి జిల్లా అటవీ శాఖ అధికారి కె. వినోద్ కుమార్ ను వివరణ కోరగా ఇటీవల కాలంలో విపరీతంగా వర్షాలు పడడం వలన గడ్డి చెత్తాచెదరం పేరుకుపోయిందని వాటిని తొలగించిన మళ్లీ మళ్లీ వర్షాల వలన తుప్పలుగా పేరుకు పోతున్నాయని అన్నారు. కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్న మాట వాస్తవమేనని వారిని త్వరలోనే గాడిలో పెడతామని వారంతా పట్టుదలతో పనిచేసేలా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ అటవీ శాఖ అభివృద్ధికి కోటి రూపాయలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని ఆ నిధులు వస్తే కొత్త కొత్త పనులు ప్రారంభించి వచ్చే పర్యాటక సీజనకు అటవీ శాఖ ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

**-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి**

**-వీసీ ద్వారా కలెక్టర్లు, అధికారులకు దిశానిర్దేశం**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సమాయత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, డీపీఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ, వచ్చే నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముందుగా మూడు దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనంతరం ఎంపీటీసీ, జెడ్పిటీసీ ఎన్నికలు, చివరగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పకడ్బందీగా దృష్టిని కేంద్రీకరించాలని, జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లు ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. శాసనసభ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, పార్టీలకు అతీతంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు సున్నితత్వంతో కూడుకుని ఉంటాయని, ఏమాత్రం అజాగ్రత్తకు తావివ్వకుండా, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ హితవు పలికారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి



అభ్యంతరాలు స్వీకరించాలని, సెప్టెంబర్ 21 న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందన్నారు. తుది ఓటరు జాబితాను వెలువరించడానికి ముందే క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే వాటిని పరిశీలించి ఓటరు జాబితాలో చేర్చే అధికారం కేవలం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. ఏ చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకుండా ప్రతీ దశలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యానికి తావివ్వకూడదని జాగ్రత్తలు సూచించారు. పంచాయతీరాజ్ చట్టం-2018 తో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలని, ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటరు జాబితాను గ్రామ పంచాయతీల వారీగా రూపొందించుకోవాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి గల్లంతు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించాలని అన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల కమిషనర్ పార్థసారథి సూచించారు. ఎంపిడిఓలు తమతమ మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి వాటి స్థితిగతులను పరిశీలించేలా చూడాలన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 వరకు ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల సంఖ్య 650 దాటితే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఒక వార్డులోని ఓటరుకు మరో వార్డులో ఓటు హక్కు ఉండకుండా జాగ్రత్త వహించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల ఓటు ఒకేచోట ఉండేలా ఓటరు జాబితాను నిశితంగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రతిఒక్కరు తమతమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అలసత్వాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని సమకూర్చుకోవాలని, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి, వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని, ర్యాండమైజెషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయాలతో పాటు మండల స్థాయిలోనూ ప్రత్యేకంగా ఎలక్షన్ సెల్ లను నెలకొల్పి, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చూడాలని ఎన్నికల కమిషనర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, జెడ్పి సీఈఓ ఉష, డీపీఓ తరుణ్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# విమర్శలున్న అధికారే విచారణ చేయడంపై విమర్శలు

-ఫిర్యాదుదారుడికే ఆధారాలు ఇవ్వాలని, విచారణకు రావాలని లేఖ

-లెక్క చేయని డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు

-రిటైర్డ్ సహకార అధికారి వద్దకు విచారణ ఫైలు...?

-ఎస్.హెచ్.ఓ ఆఫీసులో తిష్ట వేస్తున్న డిపో యజమానులు

-ఆడియో టేపులలో ప్రమోటర్ చెప్పిన మాటల ప్రకారం ఎస్.హెచ్.ఓ చల్లబడ్డారా...?

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని 3వ కల్లు సొసైటీపై వస్తున్న ఆరోపణలు విచారణ జరపాలని ఎక్సైజ్ సూపర్డెంట్ నాయక్ నిజామాబాద్ నగర ఎస్.హెచ్.ఓ కు విచారణ అధికారిగా నియమించడం జరిగింది. గత రెండు నెలల నుండి భవాని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం, నిజామాబాద్ సొసైటీలో సభ్యులుగా స్థానికేతరులు కొనసాగుతున్నారని వీరంతా అక్రమ ఆధార్ కార్డులను తప్పుడు చిరునామాలతో తప్పుడు నివాస సర్టిఫికెట్లను చూపించి స్థానికులమని సభ్యత్వం పొందడంపై గౌడ యువజన సంఘం, 3వ డిపోకు చెందిన కొంతమంది గౌడ కులస్తులు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో రెండుసార్లు, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కు, రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదులు చేయడంతో నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి వారం రోజుల్లో 3వ కల్లు సొసైటీలో జరుగుతున్న అక్రమాలపై వస్తున్న ఆరోపణలపై తప్పుడు ధృవీకరణ పత్రలతో సభ్యత్వం పొందిన సభ్యులపై సమగ్ర విచారణ జరపాలని గడువును విధించినప్పటికీ ఈ విచారణ ఏ మాత్రం ముందుకు సాగడం లేదు. ఈ డిపో విషయంలో అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్.హెచ్.ఓ నే విచారణ అధికారిగా నియమించడంపై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. గత నెలలో 3వ కల్లు సొసైటీకి చెందిన ఓ కల్లు దుకాణంలో లిక్కర్ అమ్మకం కేసులో నాస్పుడు ధోరణి వ్యవహరించినందుకు మెమో అందుకోవడం జరిగింది. తిరిగి వారం రోజుల తర్వాత 3వ కల్లు డిపోకు చెందిన రెండు దుకాణాల్లో, కల్లు డిపో నుండి కల్లు శాంపిల్స్ ని ఎటువంటి వీడియో చిత్రీకరణ లేకుండా సేకరించి తీవ్ర విమర్శల పాలు కావడం జరిగింది. సేకరించిన కల్లు శాంపిల్స్ ని ఇంతవరకు హైదరాబాద్ పంపకపోవడంపై ఎస్.హెచ్.ఓ ఈ డిపోలో భాగస్వామిగా మారారని ఆరోపణలు వస్తున్నాయి. ఒకవైపు గీత కార్మికులకు సమానంగా రావాల్సిన వాటాధనం లాభాలు కార్మికుల సంక్షేమం అన్నీ మరచి కేవలం కుటుంబం మాత్రమే బాగు పడుతుందని గౌడ సంఘం నాయకులు ఆధారాలతో సహా బయటపెట్టినప్పటికీ ఎక్సైజ్ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో కూరుకపోయి ఉన్నారు. గీతా కార్మికులకు పంచాల్సిన లాభాలను నెలవారిగా ఎక్సైజ్ కింది స్థాయి అధికారులు నుండి పై స్థాయి అధికారుల వరకు క్రమం తప్పకుండా అందజేయడంతో ఈ డిపో పై వస్తున్న ఆరోపణలపై అధికారులే అండగా నిలబడుతున్నారని బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

ఆఫీసులో ఉండాల్సిన ఫైలు రిటైర్డ్ అధికారి వద్ద విచారణ ఫైలు...

గతంలో ఎక్సైజ్ కోపరేటివ్ ఇన్స్పెక్టర్ గా పదవి విరమణ పొందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి వద్దకు ఈ విచారణ ఫైలు ఉందనేది బహిరంగ రహస్యం, ఎక్సైజ్ సూపరెంట్ విచారణ అధికారిగా ఎస్.హెచ్.ఓ నిజామాబాద్ ను నియమించగానే ప్రస్తుతం ఎక్సైజ్ సూపరెంట్ కార్యాలయంలో కోపరేటివ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న వ్యక్తి నాకు తెలిసిన రిటైర్డ్ ఉద్యోగి మొత్తం చూసుకుంటారని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి వద్దకు వెళ్లడం జరిగింది. అసలు కథ ఇక్కడే మొదలైంది. భవాని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నిజామాబాద్ కు చెందిన ప్రతి వ్యవహారాన్ని ఈ రిటైర్డ్ అధికారి రాయడం జరుగుతుందనేది అందుకే ఆయనే ఈ విషయం చూసుకుంటారని ఎస్.హెచ్.ఓ కోపరేటివ్ ఇన్స్పెక్టర్ కలిసి ఫైల్ అందచేశారని వినికిడి, సమగ్రంగా విచారణ జరిపి నిజమైన సభ్యులు ఎక్కడ ఉన్నారు. అసలు సభ్యులు, నకిలీ సభ్యులు తప్పుడు ధ్రువీకరణలతో పత్రాలు పొంది సభ్యత్వం పొందిన వారు ఎక్కడున్నారని విచారణలో నిజాలు తేల్చాల్సిన అవసరం ఉన్నప్పటికీ ఎస్.హెచ్.ఓ మాత్రం ఫైల్ అందజేసి గమ్మున కూసుకున్నారని గౌడ కులస్తులు ఆరోపిస్తున్నారు.

ఆడియో టేపుల కలకలం...

3వ కల్లు సొసైటీ లో గత ఎనిమిది సంవత్సరాలుగా జరిగిన ప్రస్తుతం జరుగుతున్న అక్రమాలపైన ఆధారాలతో సహా కొందరు గౌడ కులస్తులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తప్పుడు ధృవీకరణ పత్రాలు స్థానికేతరులు అనే ఆధారాలు చూపిస్తున్న క్రమంలోనే భవాని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ వేరే ఒక వ్యక్తితో మాట్లాడుతూ ఎక్సైజ్ సీఐతో మాట్లాడాను ఎక్సైజ్ సీఐ ని సాగబెట్టాల్సిందే. ఆయనే మనకు అన్ని చక్కదిద్దుతారని ఆడియో టేపుని విలేకరుల సమావేశంలో వినిపించడంపై కలకలంరేగింది ఇంత జరుగుతున్నా నిజామాబాద్ ఎస్.హెచ్.ఓ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

విచారణను గాలికి వదిలేసిన ఎక్సైజ్ ఎస్.హెచ్.ఓ...

వారం రోజుల లోపు సమగ్ర విచారణ జరిపి పూర్తి నివేదికను అందజేసి ఒక కాపీని ఫిర్యాదుదారుడుకు అందజేయాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశించినప్పటికీ దాదాపు 15 రోజులు గడుస్తున్న ఇంతవరకు విచారణ ముందుకు జరగడం లేదు. పై పెచ్చు ఎక్సైజ్ ఎస్.హెచ్.ఓ ఫిర్యాదుదారుడే ఆధారాలు తీసుకొచ్చి అందజేయాలని ఉత్తరం రాయడం వెనుక ఆంతర్యం ఏమిటో అనే విమర్శలు వస్తున్నాయి. 3వ కల్లు సొసైటీ విషయంలో అండగా నిలిస్తూ కాపాడుతూ వస్తున్న నిజామాబాద్ పై స్థాయి అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారని సభ్య సమాజం ఎదురుచూస్తుంది.

# పోషకాహారం, సీజనల్ వ్యాధులపై అవగాహన

అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పట్టణ ఆరోగ్య కేంద్రం అర్సపల్లి పరిధిలోని నలంద డిగ్రీ కళాశాల, ఖలీల్ వాడి నందు సీజనల్ వ్యాధులపై ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించినట్లు జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు ఘనపూర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, చికిత్స కన్నా నివారణ మిన్న, దోమల నియంత్రణ ద్వారా దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటూ దోమల ద్వారా వ్యాపించే మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడువాపు, మొదలగు వ్యాధుల నియంత్రణతోపాటు ప్రజలందరూ దోమల ద్వారా వ్యాపించే ప్రాణాంతక వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగాప్రజారోగ్యంలో భాగంగా వ్యక్తిగత ఆరోగ్య%శీ%, కుటుంబ ఆరోగ్య%శీ%, సామాజిక ఆరోగ్య%శీ%, ఆధ్యాత్మిక ఆరోగ్యం ప్రధానమైనవని, సీజనల్ వ్యాధుల్లో ప్రధానంగా వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులపై దృష్టి సారించాలని, కీటక జనిత వ్యాధుల నియంత్రణలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, ఫైలేరియా ముఖ్యమైనవని, దోమల నియంత్రణకు ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను తొలగించాలని, డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురుగు, ప్లాస్టిక్, చెత్తాచెదారాన్ని తొలగించాలని, ఇంటి పరిసరాల్లో వాడి పారేసిన గ్లాసులు, కప్పులు, సీసాలు, బకెట్లు, పగిలిన కుండలు, పాత టైర్లు, మొదలగు వాటిలో నీరు నిల్వకుండా వాటిని తొలగించాలన్నారు. అదేవిధంగా ఇళ్లలో వాడేటువంటి కూలర్లు నీటి తొట్టిలు, సంపులు, ప్రతి శుక్రవారం (ఫ్రైడే డ్రైడే) శుభ్రంగా కడిగి ఎండపెట్టి మరుసటి రోజు నీటిని పట్టుకోవాలని లేనిచో దోమలు, డెంగీ దోమలు అందులో పెరిగి ఇళ్లలో నివసించే వారికి కుట్టడంతో డెంగ్యూ వ్యాధి ప్రబలునని చెప్పారు. అదేవిధంగా మలేరియా, చికున్ గున్యా, మెదడువాపు, బోదకాలు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలన్నారు. డొమెస్టిక్, పెరి డొమెస్టిక్ నీటి నిల్వలను తొలగిస్తూ యాంటీ లార్వల్ స్ప్రే చేయాలని, దోమతెరలను వాడుతూ మెష్లు కిటికీలకు అమర్చుకోవాలన్నారు. దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.




అదేవిధంగా ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు పది నిమిషాలు ప్రతి ఇంటి వద్ద నీటి నిల్వలను తొలగిస్తూ పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడు దోమల నియంత్రణ జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా జిల్లా ప్రజలందరూ వైద్య సిబ్బందికి, ఆశాలు, ఏఎన్ఎం లకు సహకరిస్తూ సీజన్ లో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నియంత్రించాలని, అదేవిధంగా నీటి కాలుష్యం జరగకుండా ప్రతి రోజు క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలని, ఐఎస్ఐ మార్క్ కలిగిన వాటర్ ప్లాంట్ల నీటినే వాడి, డయేరియా, కలరా, అతి సారా, టైఫాయిడ్, ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్పుడే జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టిన వారం అవుతామని తెలియజేశారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు ముఖ్యంగా కలిసితమైన ఆహారం, కలుషితమైన నీరు, ఈగలు, దోమల ద్వారా కలిసితమైన చేతి వేళ్ల ద్వారా వ్యాపిస్తాయన్నారు. ముఖ్యంగా డయేరియా అతిసారా, టైఫాయిడ్, నీళ్ల విరోచనాలు, ఇలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా అంటు వ్యాధులు, జీవనశైలి వ్యాధులు, పోషకాహారము, రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రత,స్వచ్ఛమైన తాగునీరు, పరిసరాల పరిశుభ్రత, ముఖ్యంగా పోషకాహారం తీసుకోవడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధకత పెరిగి అనేక వ్యాధులను దూరం పెట్టవచ్చని, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ స్వప్న, అర్సపల్లి పట్టణ ఆరోగ్యకేంద్ర%శీ% నుండి స్వరూప ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

# నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

ఏర్పాట్లు ను పరిశీలించిన డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్‌రాజేంద్రనగర్ డి సి రవికుమార్

అక్షర విజేత రాజేంద్రనగర్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేందర్ నగర్ అసెంబ్లీ పరిధిలో పత్తికుంట,



(రాజేంద్రనగర్) పల్లె చెరువు, మైలార్ దేవ్ పల్లి చెరువుకి సంబంధించి ఏర్పాట్లు ను డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్, రాజేంద్రనగర్ డీసీ రవికుమార్ సిఐ కాస్ట్రో, రాజేందర్ నగర్ సిఐ నరేందర్ ఏర్పాట్లను పరిశీలించారు. రాజేంద్ర నియోజకవర్గం మైలార్ దేవరపల్లి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అందరూ వినాయక నిమజ్జనం నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లు వివిధ రాజకీయ పార్టీ వాళ్లు వివిధ సంఘం నేతలు అందరూ కలిసి ఏర్పాట్లను పరీక్షించారు. చెరువులో పూడిక తీసివేత అలాగే క్రేన్లని ఏర్పాటు చేసుడు లైట్లు ఏర్పాటు చేసుడు రోడ్లకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని డిసిపి మాట్లాడుతూ రాజేందర్ నగర్ సర్కిల్లోని మండపాలలో ఏర్పాటు చేసుకున్న వినాయకులను నిమజ్జనం చేయడానికి పత్తి కుంట, పళ్ళచెరువు, ఎక్కువ వినాయకుళ్ల నిమజ్జనం చేస్తారు కనుక పోలీస్ బందోబస్తు, గాని జిహెచ్ఎంసి, వాళ్లు గానీ కరెంటు ,సంబంధించిన వాళ్ళు కానీ దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేయాలని రాజేంద్రనగర్ డీసీ కోరడం జరిగింది అలాగే వీధిలైట్లు, వేదికలు,మంచి నీళ్ల, మెడికల్, కు సంబంధించిన స్టాళ్లు, అన్ని ఏర్పాటు చేయాలి నిమజ్జనానికి వచ్చే భక్తులకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి రాజేందర్ నగర్ కో కన్వీనర్ బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ భాగ్యనగర్ గణేష్ ఉత్సవంతి ఆధ్వర్యంలో ఈసారి రాజేందర్ నగర్ ఉత్సవ సమితి ఏర్పడింది ఈ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భక్తుల గానే వినాయక మండపాల ఏర్పాటుకు సంబంధించి, ఏవైనా సమస్యలు ఉంటే రాజేందర్ నగర్ గణేష్ ఉత్సవ సమితికి తెలియజేయాలి. ఎలాంటి ఇబ్బందులు ఉన్న పోలీసు వాళ్ళతో నీ , జిహెచ్ఎంసి వాళ్లతో, కరెంటు డిపార్ట్మెంట్ తో నైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఉత్సవ సమితికి తెలియజేయాలి. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి ,కొమురయ్య మలేష్ యాదవ్, సత్యనారాయణ ముదిరాజ్, బాబురావు, విజయ్ , రామేశ్వరరావు, అడికే జనార్దన్ ,రావుల భాస్కర్, శాస్త్రి పురం నిఖిలేష్ సచిన్ కిషన్ మరియు అనేకమంది పాల్గొన్నారు.

# గురుకుల ఘటనలకు సీఎం బాధ్యుడు

హైదరాబాద్గురుకులాల్లో విద్యార్థులను ఎలుకలు కరిచిన ఘటన పట్ల మాజీ మంత్రి హరీష్ ఆగ్రహం వ్యక్తం చేసారు. మొన్న మెదక్ జిల్లాలోని రామాయంపేట గురుకుల పాఠశాలలో 12మంది విద్యార్థుల మీద ఎలుకల దాడి జరిగింది. నిన్న నల్లగొండ జిల్లాలోని కొండభీమనపల్లి గురుకుల పాఠశాలలో 13 మంది విద్యార్థుల మీద ఎలుకల దాడి జరిగిందిమిస్టర్ రేవంత్ రెడ్డి..గురుకుల విద్యార్థులు ఎలుకలు కరిచి ఆసుపత్రుల పాలవుతుంటే ఏం చేస్తున్నావ్ .? పాముకాటుకు గురై విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే ఏం చేస్తున్నావ్.? కలుషిత ఆహారం తిని ఆసుపత్రుల పాలవుతుంటే ఏం చేస్తున్నావ్.? గత 8 నెలల కాలంలో 500 మంది పైగా గురుకుల విద్యార్థులు ఆసుపత్రుల పాలైతే, 36 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. గురుకులాల అధ్వాన్న పరిస్థితికి, విద్యార్థుల మరణాలకు విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న నువ్వే బాధ్యుడివని అన్నారు.మీ పాలన ఎట్లుందో చెప్పడానికి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న గురుకులాలే నిదర్శనం. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన గురుకులాలు మీ నిర్లక్ష్యం కారణంగా మసకబారుతున్నాయి. ప్రతిపక్షాల మీద నోరు పారేసుకోవడం మానేసి ఇప్పటికైనా పాలన మీద దృష్టి పెట్టు. మొద్దునిద్రను వీడి గురుకులాల్లో విద్య, భోజనం, వసతులు కల్పించేందుకు తక్షణం చర్యలు చేపట్టని అన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## చెరువులను పరిశీలించిన మేయర్

హైదరాబాద్శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని దుర్గం చెరువు, రాయిదుర్గం లోని మల్కంచెరువు, నలగండ్లలోని నలగండ్ల చెరువు తో పాటు గంగారం చెరువును జీహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి పరిశీలించారు. రాబోయే వినాయక చవితి ను దృష్టిలో పెట్టుకొని తగిన ఏర్పాట్లు చేయాలనీ ఆమె అధికారులను ఆదేశించారు. వినాయక నిమజ్జనం జరిగే సమయంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆమె కోరారు. చెరువు చుట్టూ పక్కన ఉండే ప్రాంతాన్ని, చేయాల్సిన అభివృద్ధి పై ఆమె అధికారులతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో మేయర్ తో పాటు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, స్థానిక కార్పొరేటర్,అధికారులు పాల్గొన్నారు..

## సీజనల్ వ్యాధులపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో సీజనల్ ఫీవర్, డెంగ్యూ కట్టడిపై అన్ని జిల్లాల జిల్లా వైద్యాధికారుల (ఆఓఉబాబ) తో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు . వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశం లో పాల్గొన్నారు . అనంతరం జీవన్ దాన్ పై సమీక్ష నిర్వహించారు.

## వివాహిత ఆత్మహత్య

రంగారెడ్డి రాజేంద్రనగర్ లో వివాహిత ఆత్మహత్యచేసుకుంది. సంతానం కలగడం లేదని స్వాతి తనువు చాలించింది. ప్రేమావతి పేట్ భవానీ కాలనీ లో గది లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని స్వాతి ఆత్మహత్య చేసుకుంది. దాంతో కుటుంబసభ్యులు విషాదం లో మునిగి పోయారు. రాజేంద్రనగర్ పోభవంతి నుంచి పడి తాపి మేస్త్రి మృతిరంగారెడ్డిరాజేంద్రనగర్ పరిధిలో విషాదం జరిగింది. రెండంతస్తుల భవనం పై నుండి కింద పడి వ్యక్తి మృతి చెందాడు. మాణిక్యమ్మ కాలనీలో ఘటన జరిగింది. మృతుడు మహబూబ్నగర్ జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన పెద్ద చిన్నయ్య (35) గా గుర్తించారు. మృతుడు బతుకుదెరువు కోసం వలస వచ్చి తాపీ మేస్త్రిగా జీవనం సాగిస్తున్నాడు. మృతుడికి భార్య తో పాటు ఇద్దరు పిల్లలతో కలిసి మాణిక్యమ్మ నగర్ లో నివసిస్తున్నాడు. భవన నిర్మాణం చేస్తుండగా కాలుజారి కిందపడి మృత్యువాత పడ్డాడు. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గంజాయి అమ్ముతున్న, సేవిస్తున్న నిందితులను అరెస్టు చేసిన జగదేవపూర్ పోలీసులు

- 3.323 కేజీల గంజాయి స్వాధీనం

- రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి,ఎస్ఐ చంద్రమోహన్

అక్షర విజేత గజ్వేల్, గంజాయి అమ్ముతున్న,సేవిస్తున్న నిందితులను అరెస్టు చేసిన జగదేవపూర్ పోలీసులు కేసు యొక్క వివరాలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి తెలియపరుస్తూ నిందితుల వివరాలు కోహెడ వెంకటేష్ తండ్రి వైకుంఠం,బాలాజీ నగర్,సోడే జస్వంత్ బన్నీ తండ్రి కుమారస్వామి బాలాజీ నగర్, కాప్రా,కొమిరి ప్రేమ్ రాజ్ తండ్రి మల్లయ్య,పోతారెడ్డిపల్లి, చేర్యాల,మామిడాల అరవింద్ తండ్రి మల్లేశం పోతారెడ్డిపల్లి, చేర్యాల,పోసానిపల్లి బాలకృష్ణ తండ్రి కనకయ్య, తిమ్మాపూర్,జగదేవపూర్,బంగి సంపత్ తండ్రి కనకయ్య, చాట్లపల్లి,జగదేవాపూర్,పల్లెపాటి వెంకటేష్ తండ్రి కొండయ్య మునిగడప, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ సిబ్బందితో కలిసి బుధవారం రోజు 10:30 గంటల సమయమున గొల్లపల్లి గ్రామ శివారులోని ఏఎంఆర్ కెనాల్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా అదే సమయంలో జగదేవపూర్ వైపు నుండి చేర్యాల వైపు రెండు పల్సర్ మోటార్ సైకిల్ లు వచ్చుచున్నవి.వాటిని పోలిసు వారు ఆపే ప్రయత్నం చేయగా వారు తప్పించుకోడానికి ప్రయత్నించగా,పోలిసు వారు వారిని చాకచక్యంగా పట్టుకొని తగు రీతిలో వారిని విచారించగా,వారి వద్ద గంజాయి ఉంది అని,దానిని తమ స్నేహితులకు అమ్మడానికి పోతిరేడ్డిపల్లీ గ్రామంలో ని ప్రేమ రాజ్ ఇంటికి వెళు_న్నామని చెప్పగా, పోలిసు వారు మొదటి వ్యక్తి అయిన వెంకటేష్ టి ఎస్ 28-యం -2790 యొక్క బైక్ లో తనిఖి చేయగా అందులో 1 కేజీ 300 గ్రాములు, మరియు రెండవ వ్యక్తి అయిన బన్ని జస్వంత్ బైక్ టీఎస్ 08 జెపి -6611 నందు తనిఖి చేయగా అందులో 1 కేజీ 0.23 గ్రాములు గంజాయి దొరికింది,ఇట్టి గంజాయి గత నెల జూలై 20వ తేదీ నాడు భద్రచలం వెళ్లి,అక్కడ గుర్తు తెలియని వ్యక్తుల వద్ద 15000 రూపాయలకు 5కేజీ ల గంజాయి కొనుగోలు చేశాం అని,వచ్చే దారిలో బస్సులో వస్తే గంజాయి ఎవరికైనా కనిపిస్తుంది అని పీనపాక పట్టి నగర్ వద్ద ఫంక్షన్ హాల్ ముందు గల బజాజ్ పల్సర్ బైక్ టీఎస్28-యం -2790 ని దొంగతనం చేసి,దానిపై బాలాజీ నగర్ లోని వారిఇంటికి వచ్చారని, అప్పటినుండి అందులో నుండి కొంచం గంజాయి తాగుతూ దొంగిలించిన బండిని వాడుకుంటున్నారు. గత 20 రోజులకింద వారికి పరిచయం ఉన్న ప్రేమ రాజ్ మరియు అరవింద్ లకు 2 కేజీ గంజాయిని 24 వెయ్యిలకు అమ్మినారని,వారు నిన్న ఫోన్ చేసి మల్లి గంజాయి కావాలని అడగడంతో ఈ రోజు తమ వద్ద ఉన్న గంజాయిని తీసుకొని వెళు_న్నామని, చెప్పగా,తర్వాత పోలిసు వారు, వెంకటేష్,బన్ని లను తీసుకొని పోతిరెడ్డిపల్లి లోని ప్రేమ రాజ్ ఇంటికి మద్యానం 2 గంటలకి వెళ్ళగా అట్టి సమయంలో అక్కడ ప్రేమ రాజ్,అరవింద్, గంజాయి కోసం అక్కడికి వచ్చిన బాలకిషన్ సంపత్, వెంకటేష్ లు



200 ఎమ్మెల్ గల తంసప్ బాటిల్,సెల్లో ఫైన్ గ్రిప్ యొక్క బుర్ర సాయంతో గంజాయి తాగుతూ ఉన్నారు, పోలిసు వారిని చూసి వారు పారిపోయే ప్రయత్నం చేయగా,పోలిసు వారు పట్టుకొని వారిని విచారంచగా,వారు గంజాయి తాగుతున్నాం అని ఒప్పుకున్నారు.తదుపరి విచారించాగా గతం లో ప్రేమ రాజ్ అరవింద్ లు వెంకటేష్ మరియు బన్ని నుండి 2 కేజీ గంజాయి 24 వేయిలకు కొనుగోలు చేసి వారు తాగుతూ,మిగిలినది బాలకిషన్,సంపత్,వెంకట్ఠి, మనోజ్ లకు అమ్మినామని తెలిపినారు.అదే విధంగా గతంలో తన స్నేహితుడు అయిన తేజ నెంబర్ ప్లేట్ లేని హీరో హెూండా ఫ్యాషన్ ప్రో బైక్ ని ఎక్కడో దొంగతనం చేసి తనకు ఇచ్చి వాడుకోమ్మని చెప్పినారని చెప్పగా పోలిసు వారు అట్టి బైక్ ని స్వాధీనం చేసుకున్నారు.తర్వాత ప్రేమ రాజ్ ఇంట్లో వెతకాగా 1 కేజీ గంజయి దొరకగా దానిని పోలిసు వారు సీజ్ చేయడం జరిగింది.తర్వాత బింగి సంపత్,వెంకటేష్ ల వద్ద నుండి గంజాయి కొనడానికి తెచిన 2 వేల రూపాయలు సీజ్ చేయడం జరిగింది,ప్రేమ రాజ్,అరవింద్,వెంకటేష్ ల సెల్ ఫోన్ లు సీజ్ చేయడం జరిగింది.మొత్తంగా 3.323 కేజీల గంజాయి, (ఎ -1, ఎ -2, ఎ -3 ఎ -4 ) 6సెల్ ఫోన్ లు, 2 వేల రూపాయల నగదు సీజ్ చేసి నిందితులని అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపించారు.4మోటార్ సైకిల్ లు ఇందులో రెండు దొంగతనం చేసినవి),ఈ సందర్భంగా రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మరియు హెూటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లుగాని కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే డయల్ 100,లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గంజాయి సేవించినారని అనుమానం ఉన్న ప్రతి ఒక్కరిని నార్కోటిక్స్ కిట్స్ ద్వారా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.గంజాయి కేసు చేదించడంలో కీలక పాత్ర వహించిన జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్,మరియు పోలీస్ సిబ్బందిని అభినందించి రివార్డ్ గురించి సిపి కి ప్రపోజల్ పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు,అధికారులకు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి.

అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సమాయత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, డీపీఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ, వచ్చే నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముందుగా మూడు దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనంతరం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, చివరగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పకడ్బందీగా దృష్టిని కేంద్రీకరించాలని, జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లు ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. శాసన సభ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, పార్టీలకు అతీతంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు సున్నితత్వంతో కూడుకుని ఉంటాయని, ఏమాత్రం అజాగ్రత్తకు తావివ్వకుండా, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ హితవు పలికారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంతరాలు స్వీకరించాలని, సెప్టెంబర్ 21 న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందన్నారు. తుది ఓటరు జాబితాను వెలువరించడానికి ముందే క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే వాటిని పరిశీలించి ఓటరు జాబితాలో చేర్చే అధికారం కేవలం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. ఏ చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకుండా ప్రతీ దశలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యానికి తావివ్వకూడదని జాగ్రత్తలు సూచించారు. పంచాయతీరాజ్ చట్టం-2018 తోపాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలని, ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటరు జాబితాను గ్రామ పంచాయతీల వారీగా రూపొందించుకోవాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి గల్లంతు కాకుండా



జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించాలని అన్నారు.సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల కమిషనర్ పార్థసారథి సూచించారు. ఎంపిడిఓలు తమతమ మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి వాటి స్థితిగతులను పరిశీలించేలా చూడాలన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 వరకు ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల సంఖ్య 650 దాటితే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఒక వార్డులోని ఓటరుకు మరో వార్డులో ఓటు హక్కు ఉండకుండా జాగ్రత్త వహించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల ఓటు ఒకేచోట ఉండేలా ఓటరు జాబితాను నిశితంగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రతిఒక్కరు తమతమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని,అలసత్వాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని సమకూర్చుకోవాలని, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి, వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని, ర్యాండమైజెషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా పంచాయతీ కార్యాలయాలతో పాటు మండల స్థాయిలోనూ ప్రత్యేకంగా ఎలక్షన్ సెల్ లను నెలకొల్పి, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చూడాలని ఎన్నికల కమిషనర్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ తమరి సూచనలను పాటిస్తూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై పూర్తి అవగాహనతో సర్వం సిద్దం చేస్తామని తెలిపారు. ఓటరు జాబితా రూప కల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి, వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని, ర్యాండమైజెషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సమావేశంలో పంచాయతీ అధికారి సురేష్ మోహన్, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, కందుకూర్ ఆర్డీఓ సూరజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు...